# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ గురువారం | 3 ఏప్రిల్ 2025 | ■ 12 పేజీలు


పదోన్నతితో మరింత
## బాధ్యత పెరుగుతుంది

■ 51మంది కానిస్టేబుళ్లకు హెడ్‌కానిస్టేబుళ్లుగా పదోన్నతి..
■ రామగుండం సీపీ అంబర్ కిశోర్ ఝా



3

## గాల్లో ఎగురుడే..

■ త్వరలో సాకారం కానున్న ఆదిలాబాద్ జిల్లా వాసుల కల
■ ఆదిలాబాద్ విమానాశ్రయానికి లైన్ క్లియర్
■ ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు వాయుసేన నుంచి గ్రీన్ సిగ్నల్
■ ఆదిలాబాద్ విమానాశ్రయానికి ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ అనుమతి
■ వివరాలు వెల్లడించిన మంత్రి కోమటిరెడ్డి

11

# అడుగు పండింది విమానం ఎగరనుంది




ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఎయిర్ పోర్ట్ ఏర్పాటు అంశం మరోమారు తెరపైకి వచ్చింది. ఇక్కడ విమానాశ్రయం ఏర్పాటుకు అన్ని విధాలా అనుకూలంగా ఉన్నాయంటూ భారత విమానాశ్రయ ప్రాధికార సంస్థ అధికారుల బృందం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో విమానాశ్రయ ఏర్పాటుపై జిల్లావాసుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. దేశానికి స్వాతంత్ర్యం రాక ముందే అడవుల జిల్లా ఆదిలాబాద్‌లో విమానాశ్రయం ఏర్పాటుకు అప్పటి నిజాం ప్రభుత్వ హయాంలోనే ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అప్పడే జిల్లా కేంద్రంలోని 320 ఎకరాలకుపైగా మైదాన భూమిని కూడా సేకరించారు. మరో రెండేళ్లలో విమానాశ్రయ నిర్మాణ పనులు ప్రారంభమవుతాయనగా దేశానికి స్వాతంత్రం రావడం, ఆ ఆర్వాత కొన్నాళ్లకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడడంతో విమానాశ్రయం ముచ్చట మూలనపడింది. విమానాశ్రయం ఏర్పాటు కోసం ఇప్పటికే ఆదిలాబాద్ శివారులో 369 ఎకరాలు విమానాశ్రయ భూములు ఉన్నాయి. వీటితో పాటు ఎయిర్ స్ట్రిప్ నిర్మాణానికి ఆదిలాబాద్ శివారులోని ఖానాపూర్‌లో 481.16 ఎకరాల పట్టా భూములు, 50 ఎకరాల అసైన్డ్ భూములు, అనుకుంటలో 535. 38 ఎకరాల పట్టా భూములు, 34.04 ఎకరాల అసైన్డ్ భూములు, తంతోలిలో 261.27 ఎకరాల పట్టా భూములు, 5.02 ఎకరాల అసైన్డ్ భూములు కేటాయించనున్నారు. మొత్తంగా 1590 ఎకరాల్లో ఎయిర్‌స్ట్రిప్ నిర్మాణం చేయాలని భావిస్తున్నారు.



ధాన్యం కొనుగోళ్లు
## పకడ్బందీగా చేపట్టాలి

■ కొనుగోళ్లలో అలసత్వాన్ని సహించేది లేదు..
■ నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

యాసంగి వరి ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో ఆమె యాసంగి వరి కొనుగోలు ప్రక్రియ నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు.

వివరాలు 3లో

అధికారులు క్షేత్రస్థాయిలో
## పని చేయాలి



■ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండాలి
■ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ - 12

ఢిల్లీకి చేరిన సీసీఐ 12
## సాధన ఉద్యమం

■ ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట 20 రోజులు దీక్ష..
■ బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా
■ కేంద్ర మంత్రి కుమార స్వామికి నేతల వినతి



విడీసీలకు అధికారిక
## గుర్తింపు లేదు

■ వీడీసీలు గ్రామాభివృద్ధి పేరుతో ఎటువంటి వసూళ్లకు పాల్పడినా కేసులు నమోదు చేస్తాం
■ ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి
■ జైనథ్ మండలం సాంగ్వి గ్రామంలో ఇసుక ట్రాక్టర్ల వద్ద డబ్బులు చేసిన వీడీసీ సభ్యులపై కేసు నమోదు చేసినట్లు వెల్లడి



8



## ముగిసిన టెన్త్ పరీక్షలు

ఏడాది పాటు పుస్తకాలతో కుస్తీ పట్టి పబ్లిక్ పరీక్షలు రాసిన పదో తరగతి విద్యార్థుల ఆనందానికి అవధులు లేకుండా పో యింది. తొలి పరీక్షకు గుబులు చెందిన వారు చివరి పరీక్ష ముగియడంతో కేరింతలు కొడుతూ ఇంటి ముఖం పట్టారు. గత నెల 21న పరీక్షలు ప్రారంభం కాగా బుధవారం పరీక్షలు ముగిశాయి.



# మహనీయుల చరిత్రను భావితరాలకు అందించాలి

## మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ - జిల్లా వ్యాప్తంగా సర్దార్ పాపన్నగౌడ్‌కు ఘన నివాళి

**మంచిర్యాల, ఏప్రిల్ 2 (ప్రభాత సమాచారం)** బహుజనుల రాజ్యాధికారం కొరకు పోరాడిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని, మహనీయుల చరిత్రలను భావితరాలకు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ. పురుషోత్తం, జిల్లా అధికారులతో హాజరై పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బానిస ప్రజల సంక్షేమం కోసం, రాజ్యాధికారం కోసం పోరాడిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని, ప్రభుత్వం మహనీయుల వర్ధంతి, జయంతి కార్యక్రమాలను అధికారంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. దేశ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించిన మహానుభావుల చరిత్రను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్ రెడ్డి, జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా వ్యవసాయ అధికారి కల్పన, సాంఘిక సంక్షేమశాఖ అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**జన్నారం :** మండల కేంద్రంలో జరిగిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు మూల భాస్కర్‌గౌడ్, మోకుదెబ్బ జిల్లా మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు భరత్‌కు మార్, ఇందయ్య పాల్గొన్నారు.

**దండేపల్లి :** సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని గౌడ సంఘం మండల అధ్యక్షుడు బండి రవిగౌడ్ అన్నారు. దండేపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో సంఘం నాయకులు రవీందర్, లక్ష్మీనారాయణ, రమేష్, శ్రీనివాస్, కు మారస్వామి, సత్యాగౌడ్, తిరుపతి, చంద్రగౌడ్, మల్లగౌడ్ తది తరులు పాల్గొన్నారు.

**మందమర్రి :** పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు నోముల ఉపేందర్ గౌడ్, మడి పెల్లి వెంకటేశ్వర గౌడ్, వడ్లకొండ కనకయ్య గౌడ్, నోముల శ్రీనివాస్ గౌడ్, సట్ల సంతోష్, రంగు రవిందర్, బండి శంకర్ గౌడ్, బుర్ర ఆంజనేయులు, పోతునూరి ప్రభాకర్ గౌడ్, బండారి శ్రీనివాస్, తాళ్లపేల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మహనీయుల త్యాగులు చిరస్మరణీయం



**నిర్మల్, ఏప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తి మరువలేనిదని అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ దొరలు, భూస్వాములు, పెత్తందార్లకు వ్యతిరేఖంగా పోరాడిన గొప్ప యోధుడని కీర్తించారు. చివరి శ్వాస వరకు అణగారిన వర్గాల పక్షాన పోరాడిన గొప్ప వ్యక్తి పాపన్న గౌడ్ అని అన్నారు. ఇటువంటి గొప్ప యోధుల జయంతి, వర్ధంతులను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయమని తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధనకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, సిపిఓ జీవరత్నం, గిరిజన సంక్షేమ అధికారి అంబాజీ, ఎస్సీ కార్పొరేషన్ ఈడి శంకర్, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, కుల సంఘాల నాయకులు అమరవీని నర్సా గౌడ్, అనుముల భాస్కర్ పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్

**ఇచ్చోడ, ఏప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఇచ్చోడ ప్రవేశాలకు సంబంధించిన గోడ ప్రతులను జిల్లా కలెక్టర్ రాజర్షి షా బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో చేరి అర్హత అనుభవజ్ఞులైనటువంటి అధ్యాపకుల సేవలను, ఇతర సౌకర్యాలను వినియోగించుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన విద్యతోపాటు వివిధ పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐడి కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి డాక్టర్ సంగీత, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉట్నూరు ప్రిన్సిపాల్ ఈ ప్రతాప్ సింగ్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇచ్చోడ ప్రిన్సిపాల్



డాక్టర్ ఏ శ్రీనివాస్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆర్ట్స్ అండ్ సైన్స్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ జీ రఘు తదితరులు పాల్గొన్నారు.

## పాపన్న సేవలను స్ఫూర్తిగా తీసుకోవాలి



### ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, ఏప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**

సమాజంలోని అన్యాయాలపై ధైర్యసాహసాలతో వీరోచితంగా పోరాటం చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌ను నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315వ వర్ధంతి సందర్భంగా బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశం మందిరంలో జ్యోతి ప్రజ్వలన చేసి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం పాపన్న గౌడ్ చేసిన పోరాటాలు ప్రజలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రతి ఒక్కరూ 10 మందికి సహాయం చేసి సమాజంలో పేదరిక నిర్మూలనకు పాటుపడాలని సూచించారు. నేటి యువత సర్దార్ సర్వాయి పాప న్న గౌడ్ అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, బీసీ వెల్ఫేర్ అధికారి రాజలింగు, బీసీ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## సన్న బియ్యం పంపిణీ సాఫీగా జరగాలి

### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**మామడ, ఏప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ సాఫీగా జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మామడ మండల కేంద్రంలోని రేషన్ షాపును కలెక్టర్ బుధవారం సందర్శించి, లబ్దిదారులకు స్వయంగా సన్న బియ్యం పంపిణీ చేశారు. రేషన్ దుకాణానికి కేటాయించబడిన సన్న బియ్యం నాణ్యతను పరిశీలించిన కలెక్టర్, కోటాకు అనుగుణంగా బియ్యం నిల్వలు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేసి, దానికి అనుగుణంగా బియ్యం స్టాక్ ఉందా అని పరిశీలించారు. బయోమెట్రిక్ ద్వారా రేషన్ కార్డుదారులకు బియ్యం పంపిణీ చేస్తున్న విధానాన్ని గమనించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని రేషన్ దుకాణాలలో సన్న బియ్యం నిల్వలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. జిల్లాలో మంగళవారం నుండి సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ ప్రారంభం అయ్యిందని, సకాలంలో లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ జరిగేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. తహసిల్దార్ శ్రీనివాస్, పౌరసరఫరాల శాఖ అధికారులు, డీలర్స్, సిబ్బంది పాల్గొన్నారు.



## నిరుద్యోగులకు వరం.. రాజీవ్ యువ వికాసం

**నిర్మల్, ఏప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**

రాజీవ్ యువ వికాసం పథకానికి అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రాజీవ్ యువ వికాసం పథకంపై సంబంధిత అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల నిరుద్యోగులకు స్వయం ఉపాధి కోసం ఆర్థిక చేయూతనిచ్చేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తులు చేసుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆన్ లైన్, ఆఫ్ లైన్ విధానాలలో దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ఆఫ్ లైన్ విధానంలో దరఖాస్తులు చేసుకునేందుకు సంబంధిత దరఖాస్తు పత్రాలు మండల ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాలలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ దరఖాస్తె వారములకు సంబంధిత పత్రాలను జత చేసి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. శాఖల వారీగా ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుదారులు ఎంచుకున్న స్వయం ఉపాధి ఐచ్చికాలను బట్టి శిక్షణ ఉంటుందని తెలిపారు. రాజీవ్ యువ వికాసం హెల్ప్ డెస్క్ పోస్టర్‌ను కలెక్టర్ అభిలాష వినోద్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఇన్చార్జి డిఆర్డిఓ శ్రీనివాస్ జిల్లా బీసీ, ఎస్సీ, ఎస్టి, మైనార్టీ, సంక్షేమ శాఖల అధికారులు శ్రీనివాస్, శంకర్, అంబాజీ, మోహన్ సింగ్, ఎసిడిపిఓ నాగలక్ష్మి, ఈడిఎం నదీమ్, అధికారులు పాల్గొన్నారు.



# పదోన్నతితో మరింత బాధ్యత పెరుగుతుంది

**- 51మంది కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి - పదోన్నతుల ద్వారానే పోలీసులకు గుర్తింపు**

**- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ**



**మంచిర్యాల, ఎప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లో లి51మంది కానిస్టేబుల్ లకు హెడ్ కానిస్టేబుల్‌లుగా పదోన్నతి పొందిన అధికారులకు రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిశోర్ ఝూ అభినందించి వారికి ర్యాంక్ పదోన్నతి చిహ్నాంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదోన్నతులతోనే పోలీసులకు గుర్తింపు, ఉత్సాహం వస్తుందని ఎలాంటి రిమార్క్ లేకుండా మిగిలిన సర్వీసును పూర్తి చేసి విధుల్లో మంచి పనితీరు కనబరిచి మరిన్ని పదోన్నతులు పొందాలని అన్నారు. పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ గారు అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని, ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విదులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని సూచించారు. ప్రతీ ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటాం, మానసికంగా, శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలని, మనం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చని, విధుల్లో అప్రమత్తంగా ఉండవచ్చని ఈ సందర్భంగా సీపీ సూచించారు.



---

### పోరాటయోధుడు

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్, ఎప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**

బహుజన రాజ్యాధికార పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం కలెక్టరేట్ లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, అధికారులు, గౌడ సంఘం నాయకులు, వెనుకబడిన తరగతుల కులాల సంఘాల నాయకులతో హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి పాపాన్న గౌడ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... బహుజనుల కొరకు రాజ్యాధికార పోరాటాలు చేసిన యోధుడు, మొగలాయిల దౌర్జన్యాలకు, జమీందారులకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి సజీవన్, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, నాయకులు బాలేష్ గౌడ్, సుదర్శన్ గౌడ్, మహిళ సంఘ అధ్యక్షురాలు అన్నపూర్ణ పాల్గొన్నారు.



---

## మామిడి, సరుగుడు తోటలవేలం



**బెల్లంపల్లి, ఎప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి వ్యవసాయ డివిజన్ పరిధిలోని కన్నాల ఉద్యాన నర్సరీ ప్రాంతంలో గల మామిడి, సరుగుడు తోటల వేలాన్ని బుధవారం అధికారుల సమక్షంలో పూర్తి చేసినట్లు మండల ఉద్యాన అధికారి జక్కుల అర్చన తెలిపారు. ప్రభుత్వం నిర్వహించిన ధర ప్రకారం మామిడి తోట రూ 50 వేలకు పాట ప్రారంభించగా రూ 53 వేలకు మామిడి వ్యాపారి బాబా దక్కించుకున్నారు. సరుగుడు తోటలను రూ 85 వేలకు పాట ప్రారంభించగా రూ 2 లక్షల 3 వేలకు శ్రీనివాస్ దక్కించుకున్నట్లు ఉద్యాన అధికారి అర్చన తెలిపారు. వేలం పాటలో జిల్లా ఉద్యాన అధికారి అనిత, బెల్లంపల్లి వ్యవసాయ అధికారి ప్రేమ్ కుమార్, అటవీ అధికారి రాథోడ్ శంకర్, ఉద్యాన అధికారి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

---

## మెరుగైన వైద్య సేవలు అందించాలి

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, ఎప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్లో గల పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి వార్డులు, ల్యాబ్, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ అనారోగ్య సమస్యలపై ఆసుపత్రులకు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరిస్తూ మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా అధికారులు పర్యవేక్షించాలని, వేసవికాలం కావడంతో వడదెబ్బ నుండి కాపాడుకునేందుకు పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.



---

### ధాన్యం కొనుగోలులో

## అలసత్వాన్ని సహించం

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్, ఎప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**

యాసంగి వరి ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో ఆమె యాసంగి వరి కొనుగోలు ప్రక్రియ నిర్వహణ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. త్వరితగతిన కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు సిబ్బందికి శిక్షణను ఇవ్వాలని, కొనుగోలు కేంద్రాలలో సరిపడినన్ని తూకపు యంత్రాలు, తేమ యంత్రాలు, గన్ని సంచులు అందుబాటులో ఉంచాలన్నారు. అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రతి కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సరిపడినంతమంది హమాలీలు, లారీలను సమకూర్చుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, టెంట్, ధాన్యం మద్దతు ధర తెలిపే బోర్డులు, కంట్రోల్ రూమ్ నెంబర్, కొనుగోలు కేంద్రానికి సంబంధించిన ఏజెన్సీ ఫోన్ నంబర్ లను ప్రదర్శించాలన్నారు. ధాన్యం తూకం జరిగిన 24 గంటల లోపు ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు సంబంధించి అన్ని రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ప్యాడి క్లీనింగ్ యంత్రాల ద్వారా రైతులు తమ వరి ధాన్యాన్ని శుభ్రపరిచి తూకం వేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన నాటి నుంచి రోజువారీగా ధాన్యం కొలుగోలుకు సంబంధించిన వివరాల నివేదికలను అందజేయాలన్నారు. రైస్ మిల్లర్లు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలను పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సుధాకర్, ఇన్ చార్జి డీఆర్డిఓ శ్రీనివాస్, ఇన్ చార్జి ఏడి మార్కెటింగ్ గజానంద్, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, డీసీఓ కార్యాలయ అధికారి రాజమల్లు, రైస్ మిల్లర్లు, లారీ ట్రాన్స్ పోర్ట్ ప్రతినిదులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

---

## మహనీయుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**- ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్, ఎప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**

మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులు, సంఘ నాయకులకు సూచించారు. షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ ఆధర్యంలో బుధవారం నిర్వహించిన డా॥బాబూ జగ్జీవన్ రాం, డా॥అంబేడ్కర్ జయంతి వేడుకలకు సంబంధించి సన్నాహక సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలసి పాల్గొన్నారు. ఈ నెల ఏప్రిల్ 5 వ తేదీన బాబూ జగ్జీవన్ రామ్ 118 వ జయంతి, ఎప్రిల్ 14 న 134 వ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులు, సంఘాల నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 5న బాబు జగ్జీవన్‌రామ్ 118వ జయంతి, 14న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతిని జిల్లాలో ఘనంగా నిర్వహించాలని, అందుకు సంబంధిత శాఖల అధికారులు మున్సిపల్, పంచాయితి, విద్యుత్, తదితర అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలీస్ శాఖ తరుపున గట్టి బందోబస్తును ఏర్పాటు చేయాలని, బెల్ట్ షాపులను మూసివేయించాలని సూచించారు. వివిధ సంఘాల అభిప్రాయాల మేరకు సలహాలు, సూచనల ప్రకారం జయంతి కార్యక్రమాలు ప్రభుత్వ పరంగా అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, మహనీయుల చరిత్రను భావితరాలకు తెలియజేసే విధంగా పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం జరుగుతుందని అందుకు విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఎస్టీయూ భవన్‌లో జయంతి వేడుకలు నిర్వహించనున్న సందర్భంగా వసతులు, భోజన సౌకర్యం, మజ్జిగ, తదితర సదుపాయాలకు సంబంధించి ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, వినోద్ కుమార్, సునీత, సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.







# బహిరంగ ప్రదేశాల్లో మద్యంపై నిషేధాజ్ఞలు కొనసాగింపు

## అనుమతి లేని డ్రోన్, డీజే సౌండ్స్‌పై చర్యలు - రామగుండం అంబర్ కిషోర్ ఝా

**మంచిర్యాల, ఎప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**

సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమించిందని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-04-2025 నుండి 01-05-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందన్నారు. 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

**డీజే, డ్రోన్‌లపై నిషేధాజ్ఞలు పొడగింపు.....**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్‌లలో డీజే సౌండ్‌ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్‌లతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల్ వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్‌లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 01-04-2025 నుండి 01-05-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందన్నారు.బీఎన్ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిస్తే చర్యలు తప్పవన్నారు.

**కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు..**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌ల పరిధిలో 30 పోలీస్ యాక్టు అమలులో ఉంటుందని ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలకు ముందస్తు అనుమతి తీసుకోవాలని సీపీ సూచించారు.

# ఎల్ఆర్ఎస్ ప్రక్రియ పూర్తి చేయాలి

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**భీమారం, ఎప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**

లేఅవుట్ లేని భూముల క్రమబద్ధీకరణ కోసం ప్రభుత్వం కల్పించిన ఎల్ఆర్ఎస్-2020లో భాగంగా అర్హుల నుంచి రుసుం వసూళ్ల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం ఆయన మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి ఎల్ఆర్ఎస్ ప్రక్రియ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ పనితీరును పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ సకాలంలో రుసుం చెల్లించి భూములను క్రమబద్ధీకరించుకోవాలని తెలిపారు. ఇందుకోసం మున్సిపాలిటీలు, మండల పరిషత్ కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. వేసవి ఎండల దృష్ట్యా గ్రామాల్లో మంచినీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువత ఆర్థికాభివృద్ధికి చేయుత అందిస్తోందని, అర్హులు ఈ నెల 14 లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని నర్సనిని సందర్శించారు. ఎంపీడీవో మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు సలహాలు

## చెన్నూరు ఏడీఏ బానోత్ ప్రసాద్

**మందమర్రి, ఎప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**

మండలంలోని అన్నదాతలకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సాగు సలహాలు, మెలకువలు అందించడం జరుగుతుందని రైతులు అధికారుల సలహాలను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ చెన్నూరు సహాయ వ్యవసాయ సంచాలకులు బానోత్ ప్రసాద్ కోరారు. మండలంలోని సండ్రోన్ పల్లి రైతు వేదిక ఆవరణలో బుదవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వివిధ రకాల పంటల సాగులో రైతులు విరివిగా సాంకేతిక పరమైన సలహాలు కేవలం వ్యవసాయ అధికారుల నుండి మాత్రమే పొందాలని ఆన్నారు. పంటల సస్యరక్షణ చర్యల్లో సలహాలు, సూచనలు అందించడానికి వ్యవసాయ శాఖ అధికారులు అన్ని వేళలా అందుబాటులో ఉంటారని, రాష్ట్ర ప్రభుత్వ పథకాలైన రైతు బంధు, రైతు బీమా, రైతు రుణమాఫీ వంటి పథకాలతో పాటు ప్రతి సీజన్ లో వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా అమలు చేయబడే డిజిటల్ పంటల నమోదుకు రైతులు సహకరించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకమైన ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం లబ్ది పొందుటలో ఏవైనా ఇబ్బందులు ఉంటే మండల పరిధిలోని అధికారులను సంప్రదించాలని, పంట మార్పిడికి రైతులు సహకరించాలని సూచించారు. పంట మార్పిడి ద్వారా భూసారం కాపాడుకోవడమే కాకుండా చీడ పీడలకు ఆవాసం కాకుండా పంటలను కాపాడుకోవచ్చని, ఆహార ధాన్యాల కొరతను అధిగ మించవచ్చని తెలిపారు. అడవి పందుల బారి నుండి పంటలను కాపాడుకొను విధానాల పైన, అడవి పందుల యాజమాన్యం గురించి రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు ముత్యం తిరుపతి, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.



# కల్యాణ లక్ష్మి చెక్కు అందజేత

**బెల్లంపల్లి, ఎప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రాం చందర్, మండల పార్టీ అధ్యక్షులు సింగతి సత్యనారాయణ ఆదేశాలతో బుధవారం చంద్రవెల్లి గ్రామానికి చెందిన మీసాల శంకరమ్మ కుటుంబ సభ్యులకు కల్యాణ లక్ష్మి చెక్కును కాంగ్రెస్ నాయకులు దామోదర్ గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, గణేష్, మల్లేష్, రియాజ్, మమత పాల్గొన్నారు.





# తెలంగాణ మలిదశ ఉద్యమకారుడికి నివాళి

**బెల్లంపల్లి, ఎప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**

ఇటీవల అనారోగ్యంతో మరణించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మలిదశ తెలంగాణ ఉద్యమకారులు బోయిన కొమురయ్య కుటుంబ సభ్యులను బుధవారం బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పరామర్శించారు. మంచిర్యాలలో నిర్వహించిన బోయిన కొమురయ్య దశదిన కర్మకు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ బెల్లంపల్లి టౌన్ యూత్ ప్రెసిడెంట్ సబ్బని అరుణ్, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు మురారితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# తైబజార్ వేలం రద్దు చేయాలి

## నిరసన ర్యాలీ చేపట్టిన రైతులు

**కాగజ్‌నగర్, ఎప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్ మున్సిపాలిటీ తైబజార్ రద్దు జరిగినప్పటికీ రైతుల వద్ద, కూరగాయలు అమ్మేవారి వద్ద రుసుము వసూలు చేయడాన్ని నిరసిస్తూ రైతులు ర్యాలీ చేపట్టారు. వారికి మద్దతుగా మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, బీఆర్ఎస్ నాయకులు శ్యామ్ రావు తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు. పురపాలక కమిషనర్ అంజయ్యకు మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోనప్ప మాట్లాడుతూ.. తై బజార్ గడువు ముగిసినప్పటికి పాత కాంట్రాక్టర్లు బలవంతంగా రైతుల వద్ద రుసుము వసూలు చేస్తున్నారన్నారు. గతంలో మున్సిపల్ మంత్రి కేటీఆర్‌తో మాట్లాడి తై బజార్ రద్దు చేయించానని గుర్తు చేశారు. తైబజార్ ద్వారా మున్సిపాలిటీకి వచ్చే ఆదాయం రూ.6 లక్షలు మాత్రమే అని దాని కోసం మాములు రైతులను ఇబ్బంది పెట్టడం సమంజసం కాదన్నారు. ఉన్నతాధికారులు స్పందించి తై బజార్ రద్దు చేసి అక్రమ వసూళ్లను అడ్డుకోవాలని అన్నారు. రైతులకు, విక్రయదారులకు అండగా నిలవాలని కోరారు.



# మహనీయుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి

## కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్, ఎప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**

మహనీయులు దేశానికి అందించిన సేవలు భావితరాలకు తెలిసే విధంగా మహనీయుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం కలెక్టరేట్ లో షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్ తో కలిసి హాజరై మహనీయుల జయంతి వేడుకల నిర్వహణపై అధికారులు, నిర్వహణ కమిటీ సభ్యులు, అంబేద్కర్ యువజన సంఘాల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ నెల 5న బాబు జగ్జీవన్ రామ్ జయంతి, 14న బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని తెలిపారు. ఇందులో భాగంగా మహనీయుల జయంతి రోజున విగ్రహాల అలంకరణ, వేదికల ఏర్పాట్లు చేయాలని, గ్రామాలలో, మండల కేంద్రాలలో, జిల్లా కేంద్రంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని తెలిపారు. ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపాలిటీలకు జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్ ప్రత్యేక అధికారిగా వ్యవహరిస్తారని, అధికారి సమన్వయంతో వేడుకలు ఘనంగా నిర్వహించాలని తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ఆవిష్కరణకు చర్యలు చేపట్టాలని, జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవనం కొరకు అవసరమైన స్థలం ఎంపిక చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి సజీవన్, నాయకులు సుభాష్, తుకారాం, అశోక్, చరణ్ దాస్, కేశవరావు, డోంగ్రే సునీల్, కుడుక శ్రీనివాస్, జోడే శివరాం, దుర్గం సూరజ్, చునార్కర్ లింగయ్య, యువజన సంఘాల నాయకులతో పాటు వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

## కుమ్రంభీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్, ఎప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన సీసీ రహదారులు, మురుగు కాలువల నిర్మాణ పనులను వేగవంతం చేసి 100 శాతం పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం కలెక్టర్‌లో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారితో కలిసి పంచాయతీరాజ్ ఈ.ఈ., డి.ఈ.ఈ., ఎ.ఈ.ఈ. లతో ఉపాధి హామీ పథకం కింద మంజూరైన రహదారులు, మురుగు కాలువల నిర్మాణ పనుల పురోగతి, ఎం. బి. రికార్డులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరంలో జిల్లాకు మంజూరైన సీసీ రహదారులు, మురుగు కాలువల నిర్మాణాలను నాణ్యత ప్రమాణాలతో 100 శాతం పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పనులు ప్రారంభించి మధ్యలో నిలిపివేసిన గుత్తేదారులు, ఏజెన్సీలు పనులు పూర్తి చేయాలని, ఎట్టి పరిస్థితులలో అసంపూర్తిగా ఉండకూడదని తెలిపారు. పనులు పూర్తి అయిన వాటికి సంబంధించి ఫోటోలు, వివరాలతో ఎం. బి. రికార్డులు సిద్ధం చేసి డి. ఈ.ఈ.లు, ఎ. ఈ. ఈ. లు పనులు పూర్తి అయినట్లుగా ధ్రువపత్రం సమర్పించాలని తెలిపారు. ఈ నెల 5వ తేదీ లోగా పనులు పూర్తి చేసి ఎంబి రికార్డులు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ డివిజన్ల వారీగా పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, పంచాయతీరాజ్ ఈఈ ప్రభాకర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





### అర్హులైన వారందరికీ

# సన్న బియ్యం పంపిణీ

**ఖానాపూర్, ఎప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**
ఖానాపూర్ పట్టణంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజుల సత్యంలు బుధవారం సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. పట్నంలోని రాంనగర్, పద్మావతి నగర్, సుభాష్‌నగర్, రాజీవ్‌నగర్‌లలోని రేషన్ షాపులలో బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన వారందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. ఇందులో దొనికేని దయానంద్, నిమ్మల రమేష్, షబ్బీర్ పాషాలు ఉన్నారు.

# సైబర్ క్రైమ్‌పై అవగాహన



**దహేగాం, ఎప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**
దహేగాం పోలీస్ స్టేషన్ పరిధిలోని హత్తిని గ్రామంలో బుధవారం రాత్రి పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో నూతన చట్టాలు, రోడ్డు ప్రమాదాలు మరియు ట్రాఫిక్ నియమాలు, సైబర్ మోసాలు, గంజాయి నివారణపై అవగాహన, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఎస్ఐ రాజు మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్లయితే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు.

### ఎమ్ఎల్ఎస్ పాయింట్‌ను

# తనిఖీ చేసిన తహసిల్దార్



**ముథోల్, ఎప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రమైన ముథోల్ లోని ఎంఎల్ఎస్ పాయింట్ ను బుధవారం తహసిల్దార్ శ్రీకాంత్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన గోదాం లోని స్టాక్ ను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా తూకాన్ని సైతం సరిచూశారు. బియ్యం నాణ్యతను, స్టాక్ రిజిస్టర్ పరిశీలించారు. ఆయన వెంట సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# కల్లు దుకాణాలపై పోలీసుల దాడి

**బేల, ఎప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**
మండలంలోని జంగుగూడ (సైదాపూర్)లో లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్న తెల్లకల్లు షాపుపై మంగళవారం రాత్రి జైనథ్ సర్కిల్ సీఐ సాయినాథ్, బేల ఎస్సై దివ్య భారతిలు సిబ్బందితో కలిసి దాడి చేశారు. తెల్లకల్లు షాపులోని 400 లీటర్ల కల్లును ధ్వంసం చేశారు.

# విద్యార్థి సంఘం నాయకుల అరెస్ట్




**కోటపల్లి, ఎప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**
గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడికి బయలుదేరిన గిరిజన విద్యార్థి సంఘం నాయకులను కోటపల్లి పోలీసుల అరెస్ట్ చేశారు. గిరిజన ఎమ్మెల్యేలకు మంత్రి పదవి ఇవ్వడంతో పాటు గిరిజనుల రక్షణకు ప్రత్యేక చట్టాలు తేవాలనే డిమాండ్‌తో సీఎం ఇల్లు ముట్టడి కార్యక్రమం చేపట్టినట్టు సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గుగులోతు బాపునాయక్ తెలిపారు. ఇందులో భాగంగా హైదరాబాద్ వెళ్తున్న తమను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయటాన్ని ఖండించారు. రేవంత్ సర్కారులో ఆదివాసీ, బంజారాలకు మంత్రి పదవి ఇచ్చే దాకా వదిలిపెట్టమని స్పష్టం చేశారు. గిరిజన జాతి కోసం పోరాటాలు చేసి హక్కులను సాధించుకుంటామన్నారు. బాపు నాయక్‌తో పాటు గిరిజన విద్యార్థి సంఘం నాయకులు రఘును పోలీసులు అరెస్ట్ చేశారు.

# అతివలకు అండగా ఆదిలాబాద్ షీ టీం



- సమస్యలుంటే షీ టీం బృందాలను సంప్రదించాలి
- షీ టీం నెంబర్ 8712659953
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, ఎప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**
అతివలకు అండగా ఆదిలాబాద్ షీ టీం బృందాలు 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ అందుబాటులో ఉండనున్నట్లు ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. మహిళలు, విద్యార్థిని లకు ఉద్యోగస్థలాల నందు కళాశాలల నందు ఎలాంటి సమస్యలున్న వేధింపులు ఉన్న జిల్లా షీ టీం బృందాలను సంప్రదించాలని తెలిపారు. షీ టీం బృందాలని సంప్రదించడానికి 24 గంటలు పని చేసేలా ఒక మొబైల్ నెంబర్ను 8712659953 తెలియజేశారు. ఆదిలాబాద్ జిల్లా నందు గత నెలల నందు 34 అవగాహన కార్యక్రమాలు నిర్వహించగా ఫిర్యాదులు అందిన వాటిలో మూడు ఈ పెట్టి కేసులు మరియు మావల పోలీస్ స్టేషన్ నందు ఒక ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా ఈ ఐదుగురు సిబ్బంది జిల్లా వ్యాప్తంగా గల అన్ని పాఠశాలలు కళాశాలలో ప్రతిరోజు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థినిలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ లపై, మహిళలపై సైబర్ నేరాలు జరుగు పద్ధతులను, మహిళా చట్టాలపై, నూతన చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ చైతన్య పరిచయం జరుగుతుందని తెలిపారు.

### పంటలకు నీటిని విడుదల చేయాలని నీటిపారుదల శాఖ

# కార్యాలయం ఎదుట రైతుల ధర్నా



**కడెం, ఎప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**
కడెం ప్రాజెక్టు కింద పంటలకు నీరు రాక ఎండిపోతున్నాయని రైతులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. దస్తురాబాద్ మండలంలోని దేవునిగూడెం గ్రామానికి చెందిన దాదాపు 60 మంది రైతులు బుధవారం కడెం మండల కేంద్రంలోని నీటిపారుదలశాఖ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడెం ప్రధాన కాలువ ద్వారా తమ పంటలకు నీటిని విడుదల చేయాలని, నీరు రాక పంటలు ఎండుతున్నాయన్నారు. చేతికొచ్చిన పంటలు నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్నామని, ఇప్పటికైనా అధికారులు, స్థానిక ఎమ్మెల్యే తమ గోడును పట్టించుకోవాలని వేడుకున్నారు. పంట చివరి సమయంలో నీరు విడుదల చేయకపోతే పంటలు నష్టపోతే తమకు చావే శరణ్యమని అధికారులను వేడుకున్నారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

### పాఠశాల తాళాలు

# పగలగొట్టి చోరీకి యత్నం



**కడెం, ఎప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**
మండలంలోని పెద్దూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం రాత్రి పాఠశాల గదుల తాళాలు పగలగొట్టి చోరీకి యత్నంచినట్లు ఎస్ఐ కృష్ణసాగర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం రాత్రి తాళాలు పగలగొట్టిన దుండగులు పాఠశాలలో ఎలాంటి వస్తువులు దొరకకపోవడంతో వెనుదిరిగి వెళ్లిపోయినట్లు తెలిపారు. గత మూడు రోజులుగా వరుసగా సెలవులు ఉండడంతో దుండగులు చోరీకి యత్నించినట్లు తెలిసింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భూమేశ్వర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

### సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

# సేవలు స్ఫూర్తిదాయకం

**దండేపల్లి, ఎప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**
బడుగు,బలహీనవర్గాలను ఏకంచేసి గోల్కొండ కోటను జయించి బడుగు బలహీనర్గాలకు రాజ్యాధికారాన్ని అందించిన భారతదేశపు తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని గౌడ సంఘం నేతలు అన్నారు. పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలను దండేపల్లి మండల గౌడ సంఘం అధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి గౌడ సంఘం మండల అధ్యక్షుడు బండి రవి గౌడ్ పూలమాలలు వేసి నివాళలు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. బహుజన రాజ్యాధికారం కోసం పాపన్న గౌడ్ ఉద్యమించిన తీరు ఎందరికో స్ఫూర్తిదాయకమన్నారు. పాపన్న బాటలో బహుజనులు ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం గౌరవ అధ్యక్షుడు పుల్ల లక్ష్మీ నారాయణ గౌడ్, ఉపాధ్యక్షుడు పోడేటి శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి బోమ్మగోని రమేష్ గౌడ్, దండేపల్లి గ్రామ అధ్యక్షుడు తాళ్ల కుమారస్వామి గౌడ్, గౌరవ సలహాదారుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, నర్సాపూర్ మాజీ సర్పంచ్ గాజుల లక్ష్మీ నారాయణ గౌడ్, నాయకులు గాజుల సత్యగౌడ్, తిరుపతి గౌడ్, చంద్రగౌడ్, మల్లగౌడ్ పాల్గొన్నారు.



# రాత్రి ఎన్టీఆర్‌నగర్‌లో కార్డెన్ సెర్చ్



## ఇబ్బందులుంటే డయల్ 100కు సమాచారం ఇవ్వండి

## మంచిర్యాల డీసీపీ భాస్కర్ హెచ్చరిక

**మంచిర్యాల, ఏప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలో రాత్రి పది గంటలు దాటిన తర్వాత రోడ్లపై కనిపిస్తే కఠిన చర్యలు తప్పవని మంచిర్యాల డీసీపీ భాస్కర్ హెచ్చరించారు. స్థానిక ఎన్టీఆర్ నగర్‌లో బుధవారం సాయంత్రం 5గంటల నుంచి రాత్రి 8గంటల వరకు నిర్బంధ తనిఖీలు నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి తనిఖీ చేశారు. అనుమానితుల ఆధార్‌కార్డు, సెల్‌నెంబర్, ఫొటో తీసుకుని వివరాలు సేకరించారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేని కొందరి వాహనాలను స్టేషన్కు తరలించారు. అనంతరం డీసీపీ భాస్కర్ కాలనీ ప్రజలతో సమావేశమై వారి సమస్యలు తెలుసుకున్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే సమాచారం అందించాలని కోరారు. యువతీ, యువకులు తమ బంగారు భవిష్యత్తు అంధకారం చేసుకోవద్దని సూచించారు. డ్రగ్స్, గంజాయి, పేకాట, మద్యం అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు. విద్యర్థులపై ఒక్కసారి కేసు నమోదైతే ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలకు అర్హత కోల్పోతారని తెలిపారు. మహిళలను వేధించడం, చిన్న చిన్న తగాదాల్లో తల దూర్చి కేసుల పాలైతే నేరస్తునిగా ముద్ర పడుతుందని చెప్పారు. ఎవరికైనా ఇబ్బందులు ఎదురైతే డయల్ 100కు ఫోన్ చేస్తే క్షణాల్లో పోలీసులు మీ ముందుంటారని తెలిపారు. ఏసీపీ ప్రకాష్, సీఐ ప్రమోదావు, ఎస్సైలు పాల్గొన్నారు.



## కన్నెపల్లిలో సన్న బియ్యం పంపిణీ

**బెల్లంపల్లి, ఏప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాలతో బుధవారం కన్నెపల్లి మండల కేంద్రంతో పాటు జనకాపూర్, జజ్జరవెల్లి వీరాపూర్, టేకులపల్లి, ముత్తాపూర్, మెట్టుపల్లి, నాయికుని పేట, లింగాల గ్రామాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని బెల్లంపల్లి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాధవరపు వెంకట నర్సింగరావు ప్రారంభించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పప్పుల రామాంజనేయులు, బెల్లంపల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఏల్పుల రోహిత్ మాజీ కోఆప్షన్ సభ్యులు అంకుస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గురుండ్ల సాయిలు పాల్గొన్నారు.

## సాయి కృష్ణను పరామర్శించిన

## ఎమ్మెల్సీ బాల్మూర్ వెంకట్



**మందమర్రి, ఏప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని రామన్ కాలనీ ప్రాంతానికి చెందిన దాసరి రమాదేవి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందిగా బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ పరామర్శించారు. బాధిత కుటుంబాన్ని బుదవారం ఆయన పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతురాలి కుమారుడు సాయి కృష్ణ ఎమ్మెల్సీ వెంకట్ పిఎ గా పనిచేస్తున్నారు. విషయం తెలిసిన ఎమ్మెల్సీ బాధిత కుటుంబాన్ని పరామర్శించి అధైర్య పడవద్దని అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆమె ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

## రక్తదానం ఎంతో గొప్పది

**జైపూర్, ఏప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**

అన్ని దానాలకన్నా రక్తదానం చాలా గొప్పదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. బీజేవైఎం, ఎమ్మార్పీఎస్ యువత, ఛత్రపతిశివాజీ యువసేన యువకులు రక్తదానం చేశారు. మంచిర్యాల రెడ్ క్రాస్ సొసైటీ నిర్వాహకులు కాసర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో రక్తాన్ని సేకరించారు. రక్తదానం చేసిన యువతకు బీజేపీ నాయకులు పండ్లు అందజేశారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, పార్టీ మండల అధ్యక్షుడు రాజ్ కుమార్, కోటపల్లి మండల ఇంచార్జి నాగేశ్వర్రావు, నాయకులు సాయి, సుమన్, యువకులు పాల్గొన్నారు.



## ఐఎన్టిఎస్వో పరీక్షలో విద్యార్థుల ప్రతిభ




**మంచిర్యాల, ఏప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాలలో ఫిబ్రవరి 2న నిర్వహించిన ఐఎన్టిఎస్వో పరీక్షలో శ్రీ చైతన్య లక్ష్మీనగర్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి బహుమతులు సొంతం చేసుకున్నట్లు ఎజిఎం అరవింద్ రెడ్డి, ప్రిన్సిపాల్ అయూబ్ బుధవారం తెలిపారు. హర్షిత్ రావు (8వ తరగతి), అఖిల భారత స్థాయిలో మొదటి ర్యాంకు సాధించి ట్యాబ్ అందుకోగా జిడ్డిగి అక్షిత (6వ తరగతి )ఆల్ ఇండియా 2వ ర్యాంక్, విద్యాశ్రీ (5వ తరగతి) 3వ ర్యాంక్, సందీప్ ఖన్నా(4వ తరగతి), మణిశ్రీ (3వ తరగతి) 4వ ర్యాంక్, సంయుక్త (3వ తరగతి), హంషుజ (4వ తరగతి) 5వ అఖిల భారత ర్యాంకులు సాధించారన్నారు. వీరిని పాఠశాల కోఆర్డినేటర్ నాగరాజు, డీన్ ప్రియాంక, ఉపాధ్యాయ బృందం ప్రశంసించారు.

## నూతన బోర్ వెల్ ప్రారంభం

**బెల్లంపల్లి, ఏప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి పట్టణంలోని బెల్లంపల్లి బస్తీలోని 19వ వార్డులో తాగునీటి సమస్య తీవ్రంగా మారిన విషయాన్ని ఎమ్మెల్యే గడ్డం వినోద్ దృష్టికి స్థానిక వార్డులోని కాంగ్రెస్ నాయకులు తీసుకెళ్లడంతో ఆయన స్పందించారు. త్రాగునీటి సమస్య పరిష్కారానికి చొరవ చూపారు. 19వ వార్డులో నూతన బోర్ వెల్ వేయించారు. బుధవారం సాయంత్రం స్థానిక కాంగ్రెస్ నాయకులు బోర్‌వెల్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య, మాజీ కౌన్సిలర్ కొమ్ముల సురేష్, 19వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు మొహమ్మద్ ఆసిఫ్, కదీర్ మీర్జా, అబ్దుల్ జాబి, సదానందం, అల్లం కిషన్ తో పాటు బస్తి ప్రజలు పాల్గొన్నారు.



## పేదలు సన్నబియ్యం

## స్వదినియోగం చేసుకోవాలి

### సింగిల్ విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**

పేదల కోసం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సన్న బియ్యం కార్యక్రమానికి ప్రజలు స్వదినియోగం చేసుకోవాలని సింగిల్ విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్ అన్నారు. బుధవారం తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే తో కలిసి ఆసిఫాబాద్ పట్టణంలోని టిఆర్ నగర్, రావుల వాడ, జనకాపూర్ రేషన్ షాపులలో అదేవిదంగా మండలంలోని ఖప్రి రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడు సన్న బియ్యం తీసుకోవాలని సుచించారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ షాపుల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్అండ్ఆర్ ప్యాకేజీ

## డబ్బులు చెల్లించేలా కృషి

**కాసిపేట, ఏప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**

నిర్వాసితులకు పది రోజుల్లో పునరావాస కాలనీలో ప్లాట్ల పంపిణీతో పాటు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ డబ్బులు చెల్లించేలా కృషి చేస్తామని బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ తెలిపారు. బుధవారం మండలంలోని ఓపెన్కాస్టు నిర్వాసిత దుబ్బగూడెం గ్రామస్తులతో సింగరేణి అధికారులతో కలిసి పునరావాస కాలనీలో సమావేశం నిర్వహించారు. కాలనీలో జరుగుతున్న పనుల్లో జాప్యం ఇతర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనులతో సంబంధం లేకుండా 11న ప్లాట్ల కేటాయింపు అనంతరం నిర్వాసితులు నిర్మాణాలు చేసుకోవచ్చన్నారు. ఎస్ఓటూ జీఎం విజయప్రసాద్, సివిల్ ఎస్ఈ రాము, ఎస్టేట్ అధికారిణి నవనీత, దుబ్బగూడెం గ్రామస్తులు పాల్గొన్నారు.



# బెల్ట్ షాపులపై పోలీసుల దాడులు

### దుకాణాల్లోతనిఖీలు, నలుగురిపై కేసు నమోదు

### రూ.15370 విలువ గల మద్యం స్వాధీనం



**ఆదిలాబాద్, ఏప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**

అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకూడదని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మేరకు ఈరోజు పట్టణంలోని సుందరయ్య నగర్ కాలనీలో బెల్ట్ షాపులపై తనిఖీ నిర్వహించగా అందులో నలుగురు వ్యక్తులు అనుమతులు లేకుండా బెల్ట్ షాపులు నిర్వహిస్తూ మద్యం విక్రయాలు చేయడం కారణంగా వారిపై ఆదిలాబాద్ టు టౌన్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయబడిందని తెలిపారు. నాలుగు దుకాణాలలో పట్టుబడ్డ మద్యం విలువ దాదాపు 15370/-రూపాయలు ఉండగా, జల్లార్‌పూర్ వార్ సుధాకర్, సుందరయ్య నగర్. గులేందవ ఇంద్ర, సుందరయ్య నగర్, బోయపల్లి అభి యాదవ్, సుందరయ్య నగర్, తలకోకుల భూమన్న, శ్రీరామ్ కాలనీ వారిగా గుర్తించి ఆదిలాబాద్ టు టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కోసం అప్పగించినట్లు తెలియజేశారు. బెల్ట్ షాపుల నిర్వహణ చట్ట వ్యతిరేకమని నిర్వహించిన వారిపై కేసులు నమోదు చేపడతాయని హెచ్చరించారు.





## అమ్మవారిని దర్శించుకున్న జీహెచ్ఎంసీ మేయర్

**సారంగాపూర్, ఎప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**

మండలంలోని అడెల్లి మహాపోచమ్మ అమ్మవారిని బుధవారం జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మీ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మేయర్కు అధికారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. మొక్కులు చెల్లించుకున్న అనంతరం ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న మహాపోచమ్మ దేవాలయం, పరిసరాలను పరిశీలించారు. ఆమె వెంట నాయకులు గడ్డం అరవింద్ రెడ్డి, నాయకులు ఉన్నారు.

## ఉపాధి కూలీలపై తేనెటీగల దాడి



**కోటపల్లి, ఎప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**

మండలంలోని కొండంపేట గ్రామ సమీపంలో ఉపాధి హామీ పథకం కూలీలపై బుధవారం తేనెటీగలు దాడి చేశాయి. కూలీలు అటవీ ప్రాంతంలో పని ప్రదేశానికి వెళ్తుండగా ఒక్కసారిగా దాడి చేయడంతో పరుగులు తీశారు. తేనెటీగల నుంచి తప్పించుకునేందుకు తలోవైపు పరుగు పెట్టారు. గ్రామానికి చెందిన లింగయ్య, బానయ్య, రాజు, సమ్మక్క, అంకమ్మ, బాపు స్వల్పంగా, స్వరూప తీవ్రంగా గాయపడ్డారు. వీరిని స్థానికులు చెన్నూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి బాధితులతో మాట్లాడి విషయం తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యుడు సత్యనారాయణకు సూచించారు. కూలీల పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

## యువకుడి బలవన్మరణం

**తాండూర్, ఎప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**



తన కంటిచూపు నయమవుతుందో లేదోననే బెంగతో ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని తంగళ్లపల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై కిరణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కిష్టంపేట గ్రామ పంచాయతీ తంగళ్లపల్లి గ్రామానికి చెందిన గోవిందుల కవిత- సత్యనారాయణల పెద్ద కుమారుడు రవితేజ (23) హైదరాబాద్‌లో బీటెక్ చదువుతున్నాడు. ఇటీవల కంటికి శస్త్రచికిత్స చేయించుకుని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. తనకు కంటి సమస్య తగ్గిపోతుందో లేదోనని మానసికంగా వేధనకు గురై బుధవారం మధ్యాహ్నం తాను చనిపోతున్నట్లు కుటుంబసభ్యులకు ఫోన్‌లో సమాచారం అందించి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకున్నాడు. కుటుంబ సభ్యులు ఇంటికి వచ్చేసరికి ఫ్యాన్‌కు ఉరేసుకుని ఉండడంతో హుటా హుటిన బెల్లంపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే రవితేజ మృతి చెందినట్లు ధ్రువీకరించారు. యువకుడి మేనమామ అనిల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# బాసర గోదావరి వద్ద ఆత్మహత్యాయత్నం.. ముగ్గురిని కాపాడిన పోలీస్

**ముథోల్, ఎప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**



గోదావరి నదిలో పిల్లలతో కలిసి దూకేందుకు యత్నించిన వ్యక్తికి పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించిన ఘటన మండలకేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. నిజామాబాద్ జిల్లా బోయగల్లికి చెందిన కోమటి గంగప్రసాద్, భార్య లక్ష్మి నిజామాబాద్ లోని బట్టల దుకాణంలో పని చేస్తుంటారు. వారికి ఇద్దరు ఆడ పిల్లలు వర్షిణి, రషిత ఉన్నారు. కాగా కుటుంబ సమస్యల కారణంగా తన ఇద్దరు పిల్లలను తీసుకుని గంగప్రసాద్ బుధవారం బాసర మండల కేంద్రంలోని గోదావరి నదిలో దూకి ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించాడు. అక్కడే విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ మోహన్సింగ్ గమనించి హుటాహుటిన వారి వద్దకు చేరుకున్నాడు. ఆత్మహత్యకు యత్నిస్తున్న గంగప్రసాదు అతని ఇద్దరి పిల్లలను దగ్గరికి తీసుకొని ఓదార్చాడు. గంగప్రసాద్కు కౌన్సెలింగ్ ఇచ్చి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం కుటుంబ సభ్యులకు సమాచారం అందించి వారిని అప్పగించారు. కాగా చాకచక్యంగా వ్యవహరించి ఆత్మహత్య చేసుకోకుండా కాపాడిన కానిస్టేబుల్ మోహన్ సింగ్ను ఎస్సై గణేశ్, ఇతర సిబ్బంది అభినందించారు.

## లాడ్జిలో దాడికి పాల్పడిన వ్యక్తులు అరెస్ట్



**మంచిర్యాల, ఎప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలోని శ్రీనివాస్ గార్డెన్ సమీపంలోని ఓ లాడ్జిలో ఈనెల 1న రాత్రి జరిగిన దాడి కేసులో బుధవారం ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు సీఐ ప్రమోద్ రావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం శ్రీరాంపూర్ భగత్ సింగ్ నగర్‌కు చెందిన ఉషకోయల తరుణ్ తన బంధువులు శ్రావణ్, పర్వతాలు, శ్రీకాంత్, రేవంత్లు లాడ్జిలో రూమ్ తీసుకొని శ్రావణ్ కుటుంబ సమస్యపై మాట్లాడుకుంటున్నారు. ఇదే సమయంలో రేవంత్కు తెలిసిన వ్యక్తి అశోక్రోడకు చెందిన మురుమూరు సందీప్ తన స్నేహితులు తిగుళ్ల శివకుమార్, అబ్దుల్ అఫ్రోజ్, నిఖిల్, వివేక్, అచ్యుత్, సాకేత్ లు రేవంత్తో పాటు ఇతరులపై దాడిచేశారు. పాత గొడవల కారణంగా సందీప్ రేవంత్పై దాడి చేయగా శ్రీకాంత్, తరుణ్, పర్వతాలుకు తీవ్ర గాయాలయ్యాయి. తరుణ్ ఫిర్యాదు మేరకు సందీప్, శివకుమార్, అబ్దుల్ అఫ్రోజ్, నిఖిల్, వివేక్, అచ్యుత్, సాకేత్లపై కేసు నమోదు చేయగా శివకుమార్, సాకేత్, అఫ్రోజ్లను అరెస్ట్ చేసి రిమాండకు తరలించినట్లు సీఐ తెలిపారు. నిఖిల్, వివేక్, అచ్యుత్, సందీప్‌లు పరారీలో ఉన్నారని ఆయన తెలిపారు.

## న్యాయం చేయాలని గంగపుత్రుల నిరసన




**నిర్మల్, ఎప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**

లక్ష్మణచాంద మండలం నర్సాపూర్ డబ్ల్యూకు చెందిన గంగపుత్ర కులానికి చెందిన 10 కుటుంబాల వారు తమకు న్యాయం చేయాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపి కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ కుల సంఘానికి సంబంధించిన లెక్కలు అడిగినందుకు సంఘం అధ్యక్షుడు పడగెల మహిపాల్ తమ కుటుంబాలను కుల బహిష్కరణ చేశారన్నారు. గత పది నెలలుగా కలెక్టర్, ఎస్పీలను కలిసి సమస్య పరిష్కరించాలని కోరినా పట్టించుకోవడంలేదని ఆరోపించారు. సమస్య పరిష్కారానికి వచ్చిన పోలీసులు కుటుంబానికి రూ.లక్ష చొప్పున ఇచ్చి కులంలో చేరాలని సలహా ఇచ్చారని పేర్కొన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్, జిల్లా అధ్యక్షుడు డాకూర్ తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షుడు గైని మురళీమోహన్, హెన్ఆర్పీ సంఘం అధ్యక్షుడు సురకంటి ఎల్లారెడ్డి, గంగపుత్రులు భీమన్న, ఎర్రన్న ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మంచిర్యాల వాసి మృతి

**మంచిర్యాల, ఎప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**



జిల్లా కేంద్రంలోని రాంనగర్కు చెందిన పీవోడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మంగ భర్త విజయ్ (53) బుధవారం హైదరాబాద్ రింగు రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం విజయ్ తన అన్న కూతురు సోనిని అమెరికా పంపించేందుకు ఈనెల 1న అన్నయ్య రాములు, వదిన విజయ, మరో స్నేహితుడితో కలిసి తన కారులో వెళ్లాడు. బుధవారం తెల్లవారుజామున తిరిగి వస్తుండగా రింగ్ రోడ్డుపై కంటైనర్ లారీ ఢీకొనడంతో విజయ్ అక్కడికక్కడే మృతి చెందాడు. అన్నయ్య రాములుకు, డ్రైవర్కు స్వల్ప గాయాలు కాగా రాములు భార్య విజయ తీవ్రంగా గాయపడింది. ప్రస్తుతం ఆమె హైదరాబాద్లోనే చికిత్స పొందుతోంది. విజయ్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**తాండూర్, ఎప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**

రెబ్బెన మండలం తక్కలపల్లి ఫ్లై ఓవర్ పై మంగళవారం రాత్రి సీఐ బుద్దే స్వామి ఆధ్వర్యంలో వాహనాలను పోలీసులు విస్తృతంగా తనిఖీ చేశారు. రహదారి నుండి రాకపోకలు సాగిస్తున్న ప్రతి వాహనాన్ని నిలిపి, డ్రైవర్లను బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువీకరణ పత్రాలు ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, ఫోర్ వీల్ వాహనదారులు సీటు బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## ఢిల్లీలో నిరసనలో పాల్గొన్న ఎంపీ నగేశ్, ఎమ్మెల్యే ఏలేటీ




**ఆదిలాబాద్, ఎప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సమీప ప్రభుత్వ భూముల వేలాన్ని నిలిపివేయాలని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేశ్ అన్నారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్ ఎదుట బుధవారం బీజేపీ ఎంపీలు, ప్రజాప్రతినిధులతో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఎంపీ నగేష్‌తో నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటీ మహేష్ రెడ్డి పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణకే జైబాపు, జైభీమ్ జై సంవిధాన్ పాదయాత్ర

**నార్నూర్, ఎప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**

రాజ్యాంగ పరిరక్షణకే జైబాపు, జైభీమ్, జై సంవిధాన్ పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇన్చార్జి ఆత్రం సుగుణ అన్నారు. బుధవారం మండలంలోని పూసిగూడ గ్రామం నుంచి జిల్లా కోఆర్డినేటర్ ఏఐసీసీ సభ్యుడు నరేశ్ జాదవ్తో కలిసి పాదయాత్ర ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ దేశంలో నియంతృత్వ, అప్రజాస్వామిక పాలన కొనసాగిస్తున్న బీజేపీ ప్రభుత్వ విధానాలను ప్రజలకు తెలుపాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం ప్రజలతో, కార్యకర్తలతో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లోఖండే దేవురావు, మాజీ సర్పంచ్ బానోత్ గజానందు నాయక్, మాజీ ఎంపీటీసీ పరమేశ్వర్, మహిళ నాయకురాలు బానోత్ ప్రణీత, పీఏసీఎస్ డైరెక్టర్ కాంతారావు దుర్గే, యంగ్ అండ్ డైనమిక్ లీడర్ కోరేళ్ల మహేందర్, కాంగ్రెస్ పార్టీ యూత్ జిల్లా ఉపాధ్యక్షుడు నసీర్ తదితరులు ఉన్నారు.



# ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**నిర్మల్, ఏప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో తమకు ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చాక విస్మరించిందని వీవో ఏల సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ ఆరోపించారు. వీవోఏల సమస్యలు పరిష్కరించాలని బుధ వారం కలెక్టర్ కార్యాలయాన్ని వీవోఏలు ముట్టడించారు. దీనిని ముందే గ్రహించిన పోలీ సులు కలెక్ట రేట్ ఎదుట భారీ బందోబస్తు చేపట్టి వీవోఏలను లోనికి అనుమతించకుండా అడ్డుకున్నారు. దీంతో వీవోఏలు గేటు బయట బైఠాయించారు. అనంతరం ఇన్చార్జి డీఆర్డీవో శ్రీనివాస్కు వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ.. మూడేళ్లుగా రావాల్సిన స్త్రీనిధి ఇన్సెంటివ్ డబ్బు లు వీవోఏలు, వీవోలకు ఇప్పించాలని కోరారు. చిత్రనిధి బ్యాంక్ నుంచి వీవోఏలకు నేరుగా రూ. 10వేల వేతనంతో పాటు ట్యాబ్, ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని, సీనియారిటీ ప్రాతిపదికన వీవో ఏలకు ప్రమోషన్లు ఇవ్వాలని సూచించారు. పెండింగ్ క్లెయిమ్లను వెంటనే క్లియర్ చేయాలని ఆదేశించారు. వీవోఏలు స్వప్న, సంగీత, శరత్, పవన్, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.





### మాదకద్రవ్యాలు జీవితాలను
# నాశనం చేస్తాయి

**యాంటీ నార్కోటిక్స్ బ్యూరో కరీంనగర్ రమేష్**

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**

మాదకద్రవ్యాల మత్తు జీవితాలను నాశనం చేస్తాయని యాంటీ నార్కోటిక్స్ బ్యూరో కరీంనగర్ రమేష్ అన్నా రు. బుధవారం జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య, మాతృ శ్రీ, గిరిజన మహిళ డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత గంజాయి, బ్రౌన్ షుగర్, కొకైన్, చెర్రీస్ తదితర మాదకద్రవ్యాలకు బానిసలై తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నా రని అన్నారు. జూన్ 26న ఇంటర్నేషనల్ యాంటీ డ్రగ్ డే సందర్భంగా నార్కోటిక్ కంట్రోల్ సెల్ కరీంనగర్ ఆ ధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఇందులో గెలుపొందిన వారికి బహుమతులను అందజే యడం జరుగుతుందన్నారు. అవగాహన కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

### టెన్త్ పరీక్షా కేంద్రాన్ని
# తనిఖీ చేసిన కలెక్టర్



**నిర్మల్, ఏప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**

పదవ తరగతి పరీక్షల చివరి రోజు బుధవారం మా మడ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠ శాలలోని పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు గురించి ఆరా తీశా రు. సీ.సీ కెమెరా నిఘా నడుమ నిబంధనలకు అనుగు ణంగానే పరీక్ష నిర్వహిస్తున్నారా? నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? లేదా? అని పరిశీలిం చారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, ఏ.ఎన్.ఎం, సిబ్బంది, టాయిలెట్స్ అందుబాటులో ఉన్నాయా అని గమనించారు. పరీక్ష పూర్తయిన వెంటనే ఆన్సర్ షీట్లు తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని, ఎలాంటి కాపీయింగ్ కు అవకాశం లే కుండా పూర్తి పారదర్శకంగా పరీక్షలు జరగాలన్నారు. కలెక్టర్ వెంట విద్యాశాఖ అధికారి పరుశురాం, తహ సిల్దార్ శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# ముథోల్‌లో జొన్న పంట దగ్ధం

**ముథోల్, ఏప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**

ముథోల్‌కు చెందిన కోరి యోగేష్‌కు చెందిన జొన్న పంట పూర్తిగా దగ్ధమైంది. ఆయ న తెలిపిన వివరాల ప్రకారం యోగేశ్ 10 ఎకరాల్లో మొక్కజొన్న, జొన్న పంటలు సాగు చేశాడు. చేతికొచ్చిన జొన్న పంటను ఒకే చోటకు చేర్చి కుప్పలుగా పోశాడు. ఇటీవల వర్షం కురవడంతో రక్షణ కోసం కుప్పలపై టార్పాలిన్లు కప్పి ఉంచాడు. బుధవారం ఉదయం చేనుకు వచ్చే సరికి పంట కుప్పలు కాలిపోయి ఉన్నాయి. పంట దగ్ధం కావడానికి కారణం తెలియడం లేదని రైతు వాపోతు న్నాడు. అప్పులు తెచ్చి పంట సాగు చేశా నని అప్పులు ఎలా తీర్చాలోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**బెల్లంపల్లి, ఏప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి మండలంలోని అంకుశం గ్రామంలో గల ఎస్సీ వాడలో రూ 4 లక్షల డీఎంఎఫ్టి నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను బుధవారం సిపిఐ మండల కార్యదర్శి లక్ష్మీనారాయణ ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంకురి శంకర్, కొప్పుల భానుచందర్, ముద్దం శివకుమార్, బీఆర్ఎస్ నాయ కులు ఇండ్ల రాజ మొగిలి, పెరుమాండ్ల భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎస్సెస్సీ పరీక్షలు



**ఇంటిబాట పట్టిన వసతిగృహ విద్యార్థులు**
**ఈ నెల 7నుంచి మూల్యాంకనం**

**ఆదిలాబాద్, ఏప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**

ఏడాది పాటు పుస్తకాలతో కుస్తీ పట్టి పబ్లిక్ పరీక్షలు రాసిన పదో తరగతి విద్యార్థుల ఆనందానికి అవధులు లేకుండా పో యింది. తొలి పరీక్షకు గుబులు చెందిన వారు చివరి పరీక్ష ముగియడంతో కేరింతలు కొడుతూ ఇంటిముఖం పట్టారు. గతనెల 21న పరీక్షలు ప్రారంభం కాగా బుధవారంతో ముగిశాయి. జిల్లా కేంద్రంలోని ఆయా వస తిగృహాల్లో ఉండి చదువుకున్న విద్యార్థులు ఇంటి బాట పట్టారు. తల్లిదండ్రులు వచ్చి వారిని తీసుకె ళ్లారు. బస్టాండ్ ప్రాంతం ప్రయాణికులతో కిటకి టలాడింది. పరీక్షలు ముగియడంతో విద్యాశాఖ అధికారులు మూల్యాంకనం కోసం ఏర్పాట్లు చే స్తున్నారు. ఈనెల 7 నుంచి 15 వరకు జిల్లా కేం ద్రంలోని సెయింట్ జోసెఫ్ కాన్వెంట్లో స్పాట్ నిర్వ హించనున్నారు. వివిధ జిల్లాల నుంచి లక్ష 74వేల జవాబు పత్రాలు మూల్యాంకనానికి వచ్చాయి. వాల్యుయేషన్ చేసేం దుకు ఉపాధ్యాయులకు విధులు కేటాయించే పనుల్లో అధికా రులు నిమగ్నమయ్యారు. కాగా, గురువారం జిల్లా వ్యాప్తంగా 11 కేంద్రాల్లో ఒకేషనల్ పరీక్షలు నిర్వహించనున్నారు.

# సన్న బియ్యం సద్వినియోగం చేసుకోవాలి





**ఆదిలాబాద్, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**

ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రజలందరూ కూడా ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టిందని ఈ సన్నబియ్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బుధవారం తాంసి మండలం హస్నపూర్ గ్రా మంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి, బి య్యం పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. తలమడుగు మం డలం సుంకిడి గ్రామంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ.. ప్రభుత్వం అర్హులైన ప్రజలందరికీ సన్న బియ్యం పం పిణీ చేయాలన్న ఉద్దేశంతో ప్రజా పంపిణీ ద్వారా ఇకపై ప్రతి నెల దొడ్డు బియ్యంకు బదులుగా సన్నబియ్యం అంద జేయడం జరుగుతుందన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నిర్ణయాన్ని తీసుకున్నారని తెలి పారు. సన్న బియ్యంతో పాటు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని కోరారు.

### విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే..
# కఠిన చర్యలు తప్పవు

**కుమ్రంభీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ దోత్రే**



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**

విధుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బాబా వినోద్ కుమార్‌కు నోటీసు జారీ చేస్తూ, కౌటాల డిప్యూటీ తహసీల్దార్ పై సస్పెన్షన్ వేటు వేస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బి య్యం పంపిణీ కార్యక్రమానికి జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బాబా వినోద్ కుమార్ మంగళ, బుధవారాలు డుమ్మా కొట్టడంతో అధికారి విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతే కాకుండా ప్రతి శుక్రవారం విధులకు గైర్హాజర్? అవడమే కాకుండా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి హాజరు కావడం లేదని, ఉన్నతాధికారులు ఫోన్లు చేసినా స్పందించడం లేదని షో కాజు నోటీసులో పేర్కొన్నారు. రెండు రోజుల్లో వివరణ ఇవ్వాలని కోరుతూ షోకాజు నోటీసులో పేర్కొన్నారు.

### డిప్యూటీ తహసీల్దార్‌పై సస్పెన్షన్ వేటు..

భూముల రిజిస్ట్రేషన్ విషయంలో అవకతవకలకు పాల్ప డినట్లు తేలడంతో కౌటాల డిప్యూటీ తహసీల్దార్ ఎండీ. మస్కూర్ అలీపై కలెక్టర్ సస్పెన్షన్ వేటు వేశారు. ఆసిఫా బాద్ జిల్లాలోని సర్వేనెంబర్ 65/193/3 లోని అంకోడ, బాలాజీ గ్రామంలో ఎకరం భూమి విషయంలో ఆయన అవకతవకలకు పాల్పడినట్లు తేలడంతో మస్కూర్ అలీని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# రైతుపై అడవిపంది దాడి

**జన్నారం, ఏప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**



అడవి పంది దాడిలో మండలం లోని పొనకల్ గ్రామానికి చెం దిన రైతు తీవ్రంగా గాయప డ్డాడు. బాధితుడు చిరివేణి కిషన్ తెలిపిన వివరాల ప్రకారం బుధ వారం ఉదయం పొనకల్ గ్రామ శివారులోని పంట పొలాలకు కిషన్ నీరు పెట్టేందుకు వెళ్లగా అడవిపంది ఒక్కసారిగా దాడి చేసింది. భయంతో కిషన్ కేకలు వేయగా సమీపంలో ఉన్న మరో వ్యక్తి రావడంతో అడవి పంది పారిపోయింది. దాడిలో కిషన్ కుడి భుజం, కుడి కన్ను కింద గాయాలయ్యాయి. వెంటనే కుటుంబ సభ్యులు జన్నారం ఆసుపత్రిలో చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం మంచిర్యాలకు తరలించారు.

## దమ్ముంటే నా సినిమా బ్యాన్ చేయండి :

టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత నాగవంశీ నిర్మాణంలో వచ్చిన తాజా చిత్రం మ్యాడ్ స్క్వేర్. సూపర్ హిట్ చిత్రం మ్యాడ్ సినిమాకు సీక్వెల్‌గా వచ్చిన ఈ చిత్రం ఉగాది కానుకగా మార్చి 28న ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఈ మూవీ టికెట్ రేట్లు ఎక్కువగా ఉన్నాయని.. సినిమా బాగాలేకున్న మేకర్స్ ఫేక్ కలెక్షన్స్ చూపిస్తున్నారని కామెంట్లు వస్తున్న విషయం తెలిసిందే. పలు వెబ్‌సైట్‌లలో ఈ సినిమాకు నెగిటివ్ రివ్యూలు వచ్చాయి. దీంతో తాజాగా ప్రెస్ మీట్ పెట్టిన నాగవంశీ.. మీడియా జర్నలిస్టులతో పాటు రివ్యూలు ఇచ్చే పలు వెబ్‌సైట్‌లపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఆ సినిమాకు తక్కువ కలెక్షన్లు వచ్చాయని అంటున్నారు. వారికి నేను సమాధానం చెప్పాలి అనుకుంటున్నా. ఎవరికి తక్కువ కలెక్షన్లు వచ్చాయి అనిపిస్తుందో నా దగ్గరికి రండి వారికి అసలు కలెక్షన్లు చూపిస్తాను. ఇదేమైన పెద్ద హీరో సినిమానా కలెక్షన్లు రాకున్న బయట హౌస్‌ఫుల్ బోర్డ్ పెట్టడానికి.. నాకు అలాంటి అవసరం కూడా లేదు. సినిమా ఆడుతున్నప్పుడు.. ఎందుకు సపోర్ట్ చేయడం లేదు. ఎందుకు నెగిటివ్ రివ్యూలు రాస్తున్నారు. నా మీద అంత పగ ఉంటే దమ్ముంటే నా సినిమాలు బ్యాన్ చేసి చూపించండి. నా సినిమా ఆర్టికల్స్ రాయకండి. నా దగ్గర యాడ్ తీసుకోకండి. అప్పుడు నేను కూడా చూపిస్తాను నా సినిమాను ఎలా ప్రమోట్ చేసుకోవాలో అంటూ నాగవంశీ చెప్పుకొచ్చాడు.



## శోభితకు బంపరాఫర్

### తమిళ దర్శకుడి సినిమాలో అవకాశం

అక్కినేని కోడలు, నటి శోభితా ధూళిపాళ్ల బంపరాఫర్ కొట్టినట్లు తెలుస్తుంది. పెళ్లికి ముందు బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్ సినిమాలతో బిజీగా ఉన్న ఈ భామ నాగచైతన్యతో పెళ్లి అనంతరం కొద్దిరోజులు సినిమాలకు దూరంగా ఉన్న విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు మళ్లీ సినీ రంగంలోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోంది ఈ భామ. తమిళ ప్రముఖ దర్శకుడు పా.రంజిత్ ఒక సినిమాను తెరకెక్కించబోతుండగా.. ఈ సినిమాలో హీరోయిన్‌గా శోభితా ధూళిపాళ్లకు అవకాశం దక్కినట్లు తెలుస్తుంది. తమిళ అగ్ర దర్శకుడిలలో పా.రంజిత్ ఒక్కడు. అట్టకత్తి మద్రాస్, కబాలి, కాలా, సర్పాట్ట పరంబరై, తంగలాన్ చిత్రాలతో తనకంటూ ప్రత్యేక ఇమేజ్‌ని సంపాదించుకున్నాడు రంజిత్. అయితే తంగలాన్ తర్వాత రంజిత్ వెట్టువం అనే ఒక ప్రాజెక్ట్‌ను తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాలో దినేశ్ హీరోగా నటించబోతుండగా.. ఆర్య విలన్ పాత్రలో నటించనున్నాడు. అట్టకత్తి చిత్రం తరువాత వీరి కాంబోలో వస్తున్న రెండో సినిమా ఇది. అయితే ఈ సినిమాలోనే శోభితా ధూళిపాళ్లను హీరోయిన్‌గా తీసుకుంటున్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే శోభితకు ఇది మంచి అవకాశం అని చెప్పవచ్చు.



## మళ్లీ డార్లింగ్ తోనే

పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ ప్రస్తుతం చేతినిండా సినిమాలతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. కొన్ని నెలలుగా రాజాసాబ్ చిత్రీకరణలో బిజీగా ఉన్నారు డార్లింగ్. ఇదిలా ఉంటే.. డార్లింగ్ సరసన మరోసారి ఛాన్స్ కొట్టేసింది బాలీవుడ్ బ్యూటీ దిశా పటానీ. ఇప్పటికే ప్రభాస్ తో కలిసి ఓ సినిమాలో నటించి మెప్పించింది దిశా పటానీ. కొన్నాళ్లుగా బాలీవుడ్ ఇండస్ట్రీలో సరైన హిట్టు కోసం ఎదురుచూస్తున్న ఈఅమ్మడుకు.. ఇప్పడు ప్రభాస్ సరసన వరుస ఆఫర్స్ వస్తున్నాయి. దీంతో దేశవ్యాప్తంగా దిశా పేరు మారుమోగుతుంది. మోడలింగ్ ద్వారా సినీరంగంలోకి అడుగుపెట్టిన దిశా పటానీ.. మిస్ ఇండియా పోటీల్లో పాల్గొని హైలెట్ అయ్యింది. ఆ తర్వాత వరుణ్ తేజ్ సరసన లోఫర్ సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది. కానీ ఈ సినిమా ఫ్లాప్ కావడంతో ఆమె బాలీవుడ్ షిఫ్ట్ అయ్యింది. హిందీలో వరుస ఆఫర్స్ అందుకుంటూ అక్కడే స్టార్ స్టేటస్ సంపాదించుకుంది. చాలా కాలం తర్వాత ఇటీవల నాగ్ అశ్విన్ తెరకెక్కించిన కల్కి చిత్రంలో ప్రభాస్ జోడిగా కనిపించింది. ఈ మూవీతో పాన్ ఇండియా లెవల్లో మరోసారి పాపులర్ అయ్యింది. ఇక ఇప్పడు మరోసారి ప్రభాస్ సరసన కనిపించనుందట. డైరెక్టర్ హను రాఘవపూడి దర్శకత్వంలో డార్లింగ్ నటిస్తున్న సినిమాలో ఇమాన్వీ కథానాయికగా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో మరో హీరోయిన్ దిశా పటానీ కనిపించనుందని అంటున్నారు.





## నిజాలు బయటపెట్టిన తమన్నా

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ తమన్నా భాటియా 'హ్యాపీడేస్' సినిమాతో వచ్చి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఇక ఆ తర్వాత టాలీవుడ్ స్టార్ హీరోలు మహేష్ బాబు, ఎన్టీఆర్, వెంకటేష్, చిరంజీవి, ప్రభాస్ వంటి వారితో నటించి ఎన్నో హిట్స్ తన ఖాతాలో వేసుకుంది. అలాగే పలు తమిళ చిత్రాల్లోనూ నటించిన ఈ భామ మిల్కీ బ్యూటీగా ఇండస్ట్రీలో రాణిస్తోంది. ఎన్నో సినిమాలు చేసి స్టార్ హీరోయిన్‌గా మారిన తమన్నా భాషతో సంబంధం లేకుండా వరుస ప్రాజెక్ట్స్‌తో ప్రేక్షకులను అలరిస్తోంది. అంతేకాకుండా స్పెషల్ సాంగ్స్‌లోనూ ఆడి పాడి తన డ్యాన్స్‌తో అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఇటీవల 'సికందర్' సినిమాతో వచ్చిన తమన్నా విజయం సాధించలేకపోయింది. ప్రస్తుతం ఈ అమ్మడు 'ఓదెల-2' మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ చిత్రం ఏప్రిల్ 17న థియేటర్స్‌లోకి రానుంది. ఇక తమన్నా పర్సనల్ లైఫ్ విషయానికొస్తే.. ఆమె గత కొద్ది రోజుల నుంచి నటుడు విజయ్ వర్మతో డేటింగ్‌లో ఉన్న సంగతి తెలిసిందే. వీరిద్దరు కలిసి నటించిన 'లస్ట్ స్టోరీస్-2' వెబ్ సిరీస్ షూటింగ్ సమయంలో వీరి మధ్య పరిచయం ఏర్పడగా.. అది కాస్త ప్రేమగా మారింది. ఇక ఈ జంట పలు ఈవెంట్స్‌కు కూడా హాజరయ్యారు. దీంతో త్వరలో విజయ్, తమన్నా పెళ్లి చేసుకుంటారని అంతా భావించారు. ఈ నేపథ్యం లో.. ఈ లవ్ బర్డ్స్ బ్రేకప్ చెప్పుకుని విడిపోయినట్లు వార్తలు వైరల్ అవుతున్నాయి. దీనిపై వీరిద్దరు అధికారిక ప్రకటన చేయనప్పటికీ పలు కామెంట్స్‌తో క్లారిటీ ఇచ్చారు. ఇక వీరి బ్రేకప్‌పై ఎన్ని వార్తలు వచ్చినప్పటికీ కొంతమంది అవన్నీ పుకార్లే అని అంటున్నారు.

## అందం, అభినయంతో అదరగొడుతున్న పాయల్

ఆర్ ఎక్స్ 100 సినిమాతో మంచి పాపులారిటీ సంపాదించుకున్న చిన్నది పాయల్ రాజ్ పుత్. ఈ ముద్దుగుమ్మ తన అందచందాలతో ఎప్పుడూ నెట్టింట్లో తెగ ట్రెండ్ అవుతుంటుంది. తాజాగా ఈ బ్యూటీ షార్ట్ డ్రెస్ లో తన గ్లామర్ తో కుర్రకారుకు చెమటలు పట్టిస్తుంది. డెమిన్ క్లాత్ తో తయారు చేసిన ఈ డ్రెస్ లో బు అమ్మడు చాలా అందంగా ఉంది. ప్రస్తుతం ఈ ఫొటోస్ నెట్టింట్లో తెగ వైరల్ అవుతున్నాయి. అందాల ముద్దుగుమ్మ పాయల్ గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. చేసిన సినిమాలు తక్కువే అయినా ఈ బ్యూటీ యూత్ లో మంచి క్రేజ్ సంపాదించుకుంది. ఆర్ ఎక్స్ 100 సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ మొదటి సినిమాతోనే మంచి ఫేమ్ సంపాదించుకుంది. మరీ ముఖ్యంగా ఈ సినిమాలో పాయల్ తన గ్లామర్ తో కుర్రకారుకు నిద్రలేకుండా చేసింది. పాయల్ రాజ్ పుత్ మొదటి సినిమా మంచి గుర్తింపు తెచ్చినప్పటికీ అంతగా అవకాశాలు రాలేదు. ఆర్ ఎక్స్ 100 సినిమా తర్వాత పాయల్ డిస్కో రాజా, వెంకీ మామా, అనగనగా ఓ అతిథి, పకపా. మాయాపేటిక,మంగళ వారం వంటి సినిమాల్లో నటించింది. ఈ సినిమాల్లో మంగళవారం మూవీతో మరోసారి ఈ అమ్మడుకు మంచి గుర్తింపు వచ్చింది. ఈ సినిమాలో పాయల్ తన నటనతో అందరినీ ఆకట్టుకుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉండే ఈ బ్యూటీ ఎప్పుడూ తన వరస ఫొటో షూట్ తో నెటిజన్స్ ను ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ నటి, డెమిన్ క్లాత్ తో తయారు చేసిన సింగిల్ పీస్ షాట్ ధరించి తన అందాలతో మత్తెక్కిస్తుంది. డిఫరెంట్ ఫోజులతో ఉన్న ఈ ఫొటోలు నెటిజన్స్ ను తెగ ఆకట్టుకుంటున్నాయి.



## ధనుష్ డైరెక్షన్ లో రామ్‌చరణ్..?





దక్షిణాది చిత్రపరిశ్రమలో స్టార్ హీరోగా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు ధనుష్. నటుడిగా, గాయకుడిగా, నిర్మాతగా, దర్శకుడిగా స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకున్నాడు. హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా వరుస సినిమాల్లో నటిస్తున్నాడు. తమిళంతోపాటు తెలుగులోనూ ఈ హీరోకు విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. అలాగే హిందీలోనూ పలు సినిమాలతో అలరించాడు ధనుష్. తుళ్లువతో ఇలామై సినిమాతో హీరోగా తెరంగేట్రం చేసిన ధనుష్.. ఇప్పటివరకు అనేక హిట్ చిత్రాలతో అడియన్స్ ముందుకు వచ్చాడు. హీరోగానే కాకుండా కంటెంట్ ప్రాధాన్యత ఉన్న విభిన్నమైన సినిమాలను ఎంచుకుంటూ ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నాడు. ఇన్నాళ్లు తమిళంలో వరుస సినిమాల్లో నటించిన ధనుష్.. ఇటీవలే సార్ సినిమాతో నేరుగా టాలీవుడ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చారు. ఇటీవలే జాబిలమ్మ నీకు అంత కోపమా సినిమాతో దర్శకుడిగా మరో సక్సెస్ అందుకున్నాడు. తాజాగా మరో సినిమాను రూపొందించేందుకు సిద్ధమైనట్లు టాక్ వినిపిస్తుంది. జాబిలమ్మా నీకు అంత కోపమా సినిమా తర్వాత ధనుష్, అజిత్ హీరోగా ఓ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు వార్తలు వినిపించాయి. అయితే దీని గురించి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. తాజాగా ధనుష్ కొత్త సినిమా గురించి మరో క్రేజీ న్యూస్ ఫిల్మ్ వర్గాల్లో చక్కర్లు కొడుతుంది. ధనుష్ తెరకెక్కించే కొత్త సినిమాలో హీరోగా మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించనున్నట్లు టాక్. ఆర్ఆర్ఆర్ సినిమాతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నాడు రామ్ చరణ్. ఇటీవలే గేమ్ ఛేంజర్ సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చిన చరణ్.. ప్రస్తుతం పెద్ది చిత్రంలో నటిస్తున్నాడు. డైరెక్టర్ బుచ్చిబాబు సన దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇందులో చరణ్ సరసన జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు ధనుష్ దర్శకత్వంలో చరణ్ నటించనున్న సినిమాపై క్యూరియాసిటి నెలకొంది. వీరిద్దరి కాంబోలో రాబోయే సినిమా గురించి త్వరలోనే అప్డేట్స్ రానున్నాయట. ప్రస్తుతం ధనుష్ కుబేర, ఇడ్లీ కడై చిత్రాల్లో నటిస్తున్నాడు.



# రాజీవ్ యువ వికాసం పథకంపై విస్తృత ప్రచారం నిర్వహించాలి

**వివిధ శాఖాధికారుల సమీక్షా సమావేశంలో కుమ్రంభీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**
వెనుకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకంపై ప్రజలందరికీ తెలిసే విధంగా జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం కలెక్టర్‌లో సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, ఆర్డీవో లోకేశ్వర్ రావులతో కలిసి మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, బ్యాంకు మేనేజర్లతో రాజీవ్ యువ వికాసం పథకం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో అర్హులైన వెనుకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఈ నెల 14వ తేదీలోగా రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తు చేసుకునే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయాలలో, ప్రజా పాలన సేవా కేంద్రాలు దరఖాస్తులు అందుబాటులో ఉంచడం జరిగిందని, ప్రతి మండల కేంద్రంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలలో హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయాలని, దరఖాస్తులను అందుబాటులో ఉంచాలని తెలిపారు. దరఖాస్తు నింపడంలో అభ్యర్థులకు సహాయకంగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని, ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న వారి నుండి ప్రతులు తీసుకోవాలని తెలిపారు. దరఖాస్తుదారులు ఒకే రకమైన యూనిట్ కాకుండా గ్రామాలలో ఉండే అవసరాలను బట్టి యూనిట్లను ఎంపిక ఎంపిక చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తుకు అవసరమైన కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యం చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని తహసిల్దారులను ఆయన ఆదేశించారు. రేషన్ కార్డులు ఉన్నవారికి ఆదాయ ధ్రు వపత్రం అవసరము లేదని తెలిపారు. ఈ పథకంపై గ్రామా లలో, మున్సిపాలిటీలలో ప్రజలందరికీ తెలిసే విధంగా అవ గాహన కార్యక్రమాలు నిర్వహించాలని, మండల ప్రజా పాల న సేవా కేంద్రం వద్ద పథకంలో పొందుపరిచిన యూనిట్ల వివరాలు తెలిసే విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, షె డ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సజీవన్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజేశ్వర్ జోషి, మండలాల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, బ్యాంకు మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు.

### లక్షెట్టిపేట ఎలక్ట్రానిక్
## మీడియా కార్యవర్గం ఎన్నిక



**లక్షెట్టిపేట, ఏప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**
లక్షెట్టిపేట సర్కిల్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గాన్ని బుధవారం ఐబీ విశ్రాంత భవన్ లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చింత అభినయ్ ఆధ్వర్యంలో పూర్తి స్థాయి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా జన్నారం మండలానికి చెందిన నూతి సంతోష్, ఉపాధ్యక్షులుగా ప్రశాంత్, ప్రదీప్, జాయింట్ సెక్రటరీలుగా సోక్రటీస్, అనిల్, కోశాధికారిగా శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు వై.శ్రీనివాస్, ఎర్రం తిరుపతి, పేరం రమేష్, నిజామోద్దీన్, గడ్డం వినీత్, ఆకుల కిరణ్, ముస్తఫా, బుర్ర శ్రీనివాస్, రాజేష్, రమేష్, సతీష్, అనిల్, మహేష్, కుమార్, అజ్మాత్, మహేందర్ పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఉద్యోగికి
## పదవీ విరమణ సహజం

**కాగజ్‌నగర్, ఏప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**
వృత్తిని నిబద్ధతతో నిర్వహించి సామాజిక బాధ్యతను నెరవేర్చిన ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగి పదవి విరమణ పొందాల్సిందే అని గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి అన్నారు. రేగుల గూడా గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న శంకర్‌కు ఆత్మీయ వీడుకోలు పలికారు. ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని ఆకాంక్షించారు.

## ముస్లీం మైనారిటీ ఆధ్వర్యంలో విందు

**లక్షెట్టిపేట, ఏప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**
రంజాన్‌ను పురస్కరించుకొని ఉపవాస సమయంలో పలు రకాలుగా సేవలందించిన పలు ప్రభుత్వ విభాగాల అధికారులకు బుధవారం ముస్లీం మైనారిటీ ఆధ్వర్యంలో స్నేహ పూర్వకంగా విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముస్లీం మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ షాహిద్ అలీ మాట్లాడుతూ... పవిత్ర రంజాన్‌లో ముస్లీంలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా రెవెన్యూ, ఎలక్ట్రిసిటీ, మున్సిపల్, పోలీస్ శాఖలు సహకరించయన్నారు. ప్రతి ఏటా లక్షెట్టిపేటలో మత సామరస్యం వెల్లివిరుస్తోందని వివరించారు. అనంతరం పలువురు అధికారులకు శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్ర



మంలో జనరల్ సెక్రటరీ నవాబ్ ఖాన్, నాయకులు అబ్బు భాయ్, జమీర్, ఇషాక్, ఇలియాస్, అన్వర్, షా ఖాన్, సజిల్ అంజుమ్, రియాజ్, మున్నా, సమీర్, శ్రీధర్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలు



**మందమర్రి, ఏప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**
సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పాత బస్టాండ్ రైల్వే గేట్ ప్రాంతంలో ఉన్న రేణుక ఎల్లమ్మ దేవాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలు గౌడ సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం గౌడ సంఘం నాయకులు మాట్లాడారు. 17వ శతాబ్దం లోనే దక్కన్ గడ్డపై మొదటిసారిగా బహుజన రాజ్యాన్ని స్థాపించిన తొలి బహుజన పోరాట యోధులు సర్దార్ సర్వాయి పాపన్న ఒక సాధారణ గౌడ కులంలో జన్మించి ఆనాటి సామాజిక వ్యవస్థలో ఉన్న ఆధిపత్య కులాల అధికారాన్ని బానిసత్వాన్ని ధిక్కరించి దళిత బహుజనులను రాజ్యాధికారం వైపు నడిపిన తొలి బహుజన రాజు సర్దార్ సర్వాయి పాపన్న అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ సంఘం నాయకులు నోముల ఉపేందర్ గౌడ్, మడిపల్లి వెంకటేశ్వర గౌడ్, వడ్లకొండ కనుకయ్య గౌడ్, సొల్ల వెంకా గౌడ్, నోముల శ్రీనివాస్ గౌడ్, సట్ల సంతోష్ పాల్గొన్నారు.

### మహనీయుల జయంతి ఉత్సవాల
## నిర్వహణపై సమావేశం

**మంచిర్యాల, ఏప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో 5,14 తేదీలలో నిర్వహించనున్న మహనీయుల జయంతి ఉత్సవాల నిర్వహణపై ఈ నెల 3వ తేదీన ఉదయం 10 గంటలకు జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని ఎఫ్-3లో గల జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి పోటు రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 5న డా. బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి, 14వ తేదీన అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమాల నిర్వహణ కొరకు దళిత సంఘాల ప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని తెలిపారు.

## దాడి కేసులో వ్యక్తి అరెస్ట్

**తాండూర్, ఏప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**
తాండూర్ మండలంలోని అచ్చులాపూర్ పంచాయతీ పరిధిలోగల కొమ్ముగూడెం గ్రామానికి చెందిన దాగం మల్లేష్ అనే వ్యక్తిని మద్యం మత్తులో భార్య, అత్తను కొట్టి గాయపరిచిన కేసులో బుధవారం అరెస్టు చేసినట్లు తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన కథనం మేరకు... మార్చి 16న సాయంత్రం అతిగా మద్యం తాగిన మల్లేష్ ఇంట్లో గొడవపడి భార్య లావణ్య, అత్త రాజును తలపై కొట్టి గాయపరిచారని తెలిపారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మల్లేష్‌ను అదుపులోకి తీసుకొని విచారించి అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు.

## ముగిసిన 'పది' పరీక్షలు

**మంచిర్యాల, ఏప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో పదో తరగతి పరీక్షలు బుధవారం సాంఘిక శాస్త్రం పేపరుతో ముగిసాయి. ఈసారి ఒక్క విద్యార్థి కూడా డిబార్ కాకుండా సాఫీగా పూర్తయ్యాయి. 99.70శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. చివరి రోజు రెగ్యులర్ విద్యార్థులు 9,209 మందికి గాను 9,181 మంది హాజరు కాగా, 49మంది గైర్హాజరయ్యారు. ఇందులో రెగ్యులర్ విద్యార్థులు 9,198 మందికి గాను 9,175 మంది హాజరు కాగా 23మంది గైర్హాజరయ్యారు. గతంలో ఫెయిలైన వారిలో 11మందికి గాను ఐదుగురు రాలేదు. డీఈవో యాదయ్య ఐదు పరీక్ష కేంద్రాలు, ఫ్లయింగ్ స్క్వాడ్ 15 పరీక్ష కేంద్రాలు తనిఖీ చేశారు. ఈ ఏడాది ముందస్తుగా పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా విద్యుత్, తాగునీరు సౌకర్యం కల్పించారు. పరీక్షలు హాస్టల్ విద్యార్థులు పెట్టె సర్దుకుని ఇంటిముఖం పట్టారు. కోటపల్లిలోని కేజీబీవీలో ఇన్నేళ్లు పాఠశాలతో ఉన్న బంధం ముగియడంతో విద్యార్థులు భావోద్వేగానికి గురయ్యారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు వీడ్కోలు పలికారు.

## నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీతో మేలు

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**
నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యంతో ఎంతో మేలు జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం రెబ్బెన మండలం కేంద్రంలోని చౌక ధరల దుకాణంలో అదనపు కలెక్టర్ డేవిడ్, ఎమ్మెల్యే కోవ లక్ష్మి, ఇతర అధికారులతో కలిసి రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... అర్హులైన రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని తెలిపారు. జిల్లాలోని 314 పౌర సరఫరాల దుకాణాల ద్వారా ప్రతి రేషన్ కార్డుదారులకు ఉచితంగా సన్నబియ్యాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, పేర్ల తొలగింపులు, చేర్పులు చేసుకోవచ్చని, బియ్యం పంపిణీ సమయంలో లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బియ్యం పంపిణీ ప్రక్రియలో ఏదైనా అక్రమాలు చేపడితే సదరు వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని, బియ్యం పంపిణీ చేసే పౌరసరఫరాల దుకాణాల వద్ద కార్డుదారుల కొరకు నీడ, త్రాగునీరు సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. కోవ లక్ష్మి మాట్లాడుతూ... అర్హులైన పేదవారి కడుపు నింపేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి పండుగ వాతావరణంలో అర్హులైన అందరికీ అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వం అర్హులైన రేషన్ కార్డుదారులకు కుటుంబంలోని ప్రతి సభ్యుడికి 6 కిలోల



చొప్పున సన్నబియ్యాన్ని ఉచితంగా అందిస్తుందని, ప్రతి కార్డుదారుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నూతన రేషన్ కార్డులు మంజూరు చేసి వారికి కూడా సన్నబియ్యం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, రెబ్బెన మండల తహసిల్దార్ రామ్ మోహన్ రావు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు రంగు మహేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# నెరవేరనున్న విమానం కల

- సాకారం కానున్న ఆదిలాబాద్ జిల్లా వాసుల కల
- ఆదిలాబాద్ విమానాశ్రయానికి లైన్ క్లియర్
- ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు వాయుసేన గ్రీన్ సిగ్నల్
- విమానాశ్రయానికి ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ఓకే
- వివరాలు వెల్లడించిన మంత్రి కోమటిరెడ్డి



(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఎయిర్ పోర్ట్ ఏర్పాటు అంశం మరోమారు తెరపైకి వచ్చింది. ఇక్కడ విమానాశ్రయం ఏర్పాటుకు అన్ని విధాలా అనుకూలంగా ఉన్నాయంటూ భారత విమానాశ్రయ ప్రాధికార సంస్థ అధికారుల బృందం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో విమానాశ్రయ ఏర్పాటుపై జిల్లా వాసుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. దేశానికి స్వాతంత్ర్యం రాక ముందే అడవుల జిల్లా ఆదిలాబాద్‌లో విమానాశ్రయం ఏర్పాటుకు అప్పటి నిజాం ప్రభుత్వ హయాంలోనే ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అప్పడే జిల్లా కేంద్రంలోని 320 ఎకరాలకుపైగా మైదాన భూమిని కూడా సేకరించారు. మరో రెండేళ్లలో విమానాశ్రయ నిర్మాణ పనులు ప్రారంభమవుతాయనగా దేశానికి స్వాతంత్రం రావడం, ఆ ఆర్వాత కొన్నాళ్లకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడడంతో విమానాశ్రయం ముచ్చట మూలనపడింది. విమానాశ్రయం ఏర్పాటు కోసం ఇప్పటికే ఆదిలాబాద్ శివారులో 369 ఎకరాలు విమానాశ్రయ భూములు ఉన్నాయి. వీటితో పాటు ఎయిర్ స్ట్రిప్ నిర్మాణానికి ఆదిలాబాద్ శివారులోని ఖానాపూర్‌లో 481.16 ఎకరాల పట్టా భూములు, 50 ఎకరాల అసైన్డ్ భూములు, అనుకుంటలో 535.38 ఎకరాల పట్టా భూములు, 34.04 ఎకరాల అసైన్డ్ భూములు, తంతోలిలో 261.27 ఎకరాల పట్టా భూములు, 5.02 ఎకరాల అసైన్డ్ భూములు కేటాయించనున్నారు. మొత్తంగా 1590 ఎకరాల్లో ఎయిర్‌స్ట్రిప్ నిర్మాణం చేయాలని అధికారులు భావిస్తున్నారు. దీనిని ఆనుకుని పక్కనే డొమెస్టిక్ ఎయిర్ పోర్టు ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. ఈ ప్రాంతంలో విద్యుత్, నీరు, రోడ్లు, భవనాల కోసం 40 కోట్ల మేర అవసరమవుతుందని అంచనా వేశారు. ఇప్పటికే ఇక్కడ బహుళ అంతస్తుల భవనాల నిర్మాణం నిలిపేశారు. ఎయిర్‌ఫోర్స్ విభాగం అధికారులు కూడా ఇప్పటికే రెండుసార్లు పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో విమానాశ్రయం నెలకొల్పితే ఉత్తర తెలంగాణలోని ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. అంతర్జాతీయస్థాయిలో ఈ మూడు జిల్లాలకు గుర్తింపు వస్తుంది. రాకపోకలు పెరిగి వ్యాపారంతో పాటు ఉన్నతాధికారులు, జాతీయ నాయకుల తాకిడి పెరుగుతుంది.

ఆదిలాబాద్‌కు ఎయిర్‌పోర్టు కావాలన్న ఎన్నో ఏళ్ల కల నేర వేరిందని, ఈ సందర్భంగా జిల్లా ప్రజలతో పాటు తెలంగాణ ప్రజలందరికీ మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. కొద్ది రోజుల క్రితం మామునూర్ ఎయిర్‌పోర్టుకు అనుమతులు సాధించామని, ఇప్పుడు ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు ఇండియన్ ఎయిర్‌పోర్స్ నుంచి అనుమతులు సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఆరు నెలల వ్యవధిలోనే రెండు ఎయిర్ పోర్టులకు అనుమతులు సాధించడం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అవిశ్రాంత కృషికి దక్కిన ఫలితమని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. ఆదిలాబాద్ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేసి, పౌరవిమాన సేవలను అందుబాటులోకి తీసుకురావాలని తెలంగాణ ప్రభుత్వం చేసిన అభ్యర్థనకు భారత వాయుసేన అధికారులు సముఖత వ్యక్తం చేయడంతో పాటు అక్కడ భవిష్యత్తులో వాయుసేన శిక్షణా కేంద్రాన్ని నెలకొల్పే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు లేఖలో తెలిపారని మంత్రి తెలిపారు.

**పౌర విమాన సేవలు ప్రారంభించేలా సేవలు..**

వీటితో పాటు తెలంగాణ ప్రభుత్వానికి పౌర విమాన సేవలను ప్రారంభించేందుకు కావాల్సిన అనుమతులు మంజూరు చేస్తున్నట్లు వాయుసేన అధికారులు లేఖ ద్వారా తెలిపారని వివరించారు. ఈ విమానాశ్రయాన్ని పౌర విమానయానానికి, ఎయిర్ ఫోర్స్ విమానాల రాకపోకలకు అనుగుణంగా ఒక జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్‌గా అభివృద్ధి చేయాలని వాయుసేన సూచించినట్లు మంత్రి తెలిపారు. పౌర విమానాల రాకపోకలకు అనువుగా రన్‌వే పునర్నిర్మాణం చేయడంతో పాటు, పౌర టర్మినల్ ఏర్పాటు, ఎయిర్‌క్రాఫ్ట్ ఎప్రాన్ వంటి ఇతర మౌలిక వసతులను అభివృద్ధి చేయడం వంటి పనులు చేయాల్సి ఉందన్నారు. ఇందుకు అవసరమైన భూమిని ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ)కు సమకూర్చుకోవాలని వాయుసేన అధికారులు లేఖలో సూచించినట్లు మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. ఎయిర్ పోర్ట్‌కు అవసరమైన అన్ని అనుమతులు పొందేందుకు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా డిటెయిల్డ్ ప్రపోజల్స్‌ను భారత వాయుసేనకు సమర్పించాలని కోరినందున అందుకు సంబంధించిన తదుపరి కార్యాచరణను అధికారులతో సమీక్షిస్తున్నామన్నారు.

**త్వరలోనే నివేదిక కేంద్రానికి...**

అతిత్వరలోనే అన్ని వివరాలతో కూడిన నివేదికను రూపొందించి కేంద్రానికి, సంబంధిత విభాగాలకు సమర్పిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణలో ఇటీవల మామునూర్, ఇప్పుడు ఆదిలాబాద్ ఎయిర్ పోర్టులకు అనుమతుల మంజూరీలో సహకరిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడుకి, రాష్ట్రంలో ఎయిర్ పోర్ట్‌ల ఏర్పాటుకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కోమటిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

**ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్‌కు కేంద్రం సంసిద్ధత..**

దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ అభివృద్ధి పనులకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు తెలంగాణ రోడ్లు భవనాల శాఖ ముఖ్య కార్యదర్శికి ఇండియన్ ఎయిర్ ఫోర్స్ డైరెక్టర్ లేఖ రాశారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న ఎయిర్‌పోర్టు నిర్మాణ పునరుద్ధరణ పనులకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఇండియన్ ఎయిర్ ఫోర్స్ డైరెక్టర్ సనప్ బాజీరావు రామ్నాథ్ స్పష్టం చేస్తూ లేఖ పంపారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌నకు సంబంధించిన ఎయిర్ క్రాఫ్ట్‌లను నడిపేందుకు వీలుగా తాము చర్యలు తీసుకుంటామని ఆ లేఖలో పేర్కొన్నారు. రన్ వే అభివృద్ధి పనులతో పాటు ఎయిర్ పోర్ట్ నిర్మాణ పనులకు సంబంధించిన చర్యల విషయంలో నిరభ్యంతర పత్రాన్ని ఇచ్చేందుకు అనుకూలత తెలిపారు. దీంతో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో కొన్నేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఎయిర్ పోర్ట్ నిర్మాణ పనులకు సంబంధించిన ప్రతిపాదనలు మళ్లీ జీవం పోసుకున్నాయి. పార్లమెంట్ సమావేశాల్లో తాజాగా ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యుడు జి.నగేష్ ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ అంశాన్ని లేవనెత్తారు. గత రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ లేఖలు కూడా రాసింది. తాజాగా కేంద్రం ఈ విషయంలో స్పందించి ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణ విషయంలో సానుకూలత వ్యక్తం చేయడంతో నిర్మాణ పనులకు మోక్షం కలుగుతాయని జిల్లా వాసులు భావిస్తున్నారు. తాజా నిర్ణయంపై ఎంపీ నగేష్ ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ సహా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీంతో పాటు ఇటీవల జరిగిన అంసెబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం ఆదిలాబాద్ జిల్లా తనకు ఎంతో అభిమానమని ఆదిలాబాద్ జిల్లా ఎయిర్ పోర్టు తెచ్చే బాధ్యత తనదని ముక్తకంఠంతో చెప్పారు. అనుకున్నట్లుగానే కేంద్రం నుంచి ఎయిర్ పోర్ట్‌కు గ్రీన్‌సిగ్నల్ వచ్చింది.

**ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు మోదీ గిఫ్ట్..**
**పాయల్ శంకర్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే**

నరేంద్ర మోదీ ఆదిలాబాద్‌కు వచ్చివెళ్లిన తర్వాత ఏమి ఇవ్వలేదని కాంగ్రెస్ పార్టీతో పాటు పలువురు విమర్శించారు. ఇప్పుడు విమానాశ్రయం ఏర్పాటుకు కేంద్రం నుంచి ప్రాథమికంగా అనుమతి లభించింది. రానున్న రోజుల్లో శిక్షణ కేంద్రం కూడా ఏర్పడుతుంది. సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా వ్యవహరించడం శుభపరిణామం. ఢిల్లీ, హైదరాబాద్ స్థాయిలో విస్తృతంగా ప్రయత్నాలు చేశాను. అటు కేంద్ర మంత్రులను, ఇటు రాష్ట్రాన్ని ఒప్పించడం ద్వారా మా ఈ ప్రయత్నం సక్సెస్ అయ్యింది.

**మోదీ చిత్తశుద్ధికి నిదర్శనం.. నగేశ్, ఆదిలాబాద్ ఎంపీ**

కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆదిలాబాద్ ఎయిర్ పోర్టు ఏర్పాటుకు అనుమతి ఇచ్చారు. ప్రధానంగా ఇటీవల నేను రెండు సార్లు పార్లమెంట్లో ఈ అంశాన్ని ప్రస్తావించాను. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా ప్రతిపాదన రావడం జరిగింది. ప్రధానమంత్రి మోదీ, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ఆదిలాబాద్ ప్రజల పక్షాన కృతజ్ఞతలు.

**థాంక్యూ సీఎం సార్..**
**ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజల చిరకాల స్వప్నమైన విమానాశ్రయం ఏర్పాటుకు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజల తరుపున ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం ఆదిలాబాద్‌లో ఎయిర్ పోర్టు ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఆయన సీఎంకు ఫోన్ చేసి జిల్లా ప్రజల పక్షాన, ప్రజాప్రతినిధులు పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఇటీవల అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డి ఆదిలాబాద్ జిల్లాకు ఎయిర్ పోర్టు తీసుకువచ్చే బాధ్యత నాది అని ప్రకటించడం.. జిల్లాకు ఎయిర్‌పోర్టు మంజూరు కాడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

## జోడేఘాట్ నుంచి యాత్ర ప్రారంభం

కెరమెరి, ఏప్రిల్ 2 (ప్రభాత సమాచారం)

మండలంలోని కుమురంభీం పోరుగడ్డ జోడేఘాట్ నుంచి జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ యాత్రను బుధవారం కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు మాట్లాడారు. మహాత్మా గాంధీ, అంబేడ్కర్, రాజ్యాంగం విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. రాజ్యాంగాన్ని మార్చుతామని బీజేపీ ప్రకటించడం అంబేద్కర్ను అవమానించడమే అవుతుందన్నారు. అంతకు ముందు కరపత్రాలు ఆవిష్కరించారు. నాయకులు ఆత్రం కుసుంబావు, మునీర్ అహ్మద్, వసంత్రవు, న్యానేశ్వర్, జలపతి రావు, కులొద్దీన్, ఇందిరా, తిరుపతి, విశ్వనాథ్, పాలక్‌ఆవు, భీంరావు, రవి, సిరాజ్ పాల్గొన్నారు.



## 'పోడు' సమస్యల పరిష్కారానికి కృషి



బెజ్జూర్, ఏప్రిల్ 2 (ప్రభాత సమాచారం)

సిర్పూర్ నియోజకవర్గంలోని పోడు రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ దండే విఠల్ అన్నారు. మండలంలోని చిన్నసిద్దాపూర్ అభయాంజనేయ స్వామి ఆలయంలో బుధవారం స్వాములతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ రైతులు వారి సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లారు. ఏళ్లుగా భూములు సాగు చేస్తున్నామని, 2017లో భూప్రక్షాళన సర్వేలో ప్రభుత్వం అసైన్డ్ పట్టా పాస్పుస్తకాల వివరాలు నమోదు చేసిందని తెలిపారు. ఇప్పటివరకు పాస్బుక్లు రాకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని పేర్కొన్నారు. అటవీశాఖ అధికారులు పాస్ పుస్తకాలు రాకుండా అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ, అటవీ శాఖలు ఉమ్మడి సర్వే చేసి, పట్టాలు జారీ చేయాలని కోరారు. సీసీ రోడ్లు మంజూరు చేయా లని విన్నవించారు. మండల కేంద్రంతోపాటు కృష్ణపల్లి, సలుగుపల్లి గ్రామాల్లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా ప్రారంభించాలి

కెరమెరి, ఏప్రిల్ 2 (ప్రభాత సమాచారం)

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా ప్రారంభించాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. మండలంలోని కొఠారి గ్రామంలో బుధవారం జెడ్పీ సీఈవో లక్ష్మీనారాయణతో కలిసి పర్యటించారు. అనేక మంది ఇప్పటికీ కనీసం గుంతలు కూడా తవ్వకపోవడానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. వెంటనే నిర్మాణాలు ప్రారంభించాలని, దశల వారీగా బిల్లులు అందుతాయని తెలిపారు. అనంతరం నర్సరీని తనిఖీ చేశారు. ఎండల నేపథ్యంలో మొక్కల రక్షణకు గ్రీనెనెట్ ఉపయోగించాలని సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను పరిశీలించారు. మోడల్ ఇందిరమ్మ ఇంటిని పరిశీలించారు.

## సంక్షేమ పథకాలు వినియోగించుకోవాలి

పెంచికల్‌పేట్, ఏప్రిల్ 2 (ప్రభాత సమాచారం)



అర్హులు సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని కాగజ్నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా అన్నారు. మండలంలోని లోడుపల్లి గ్రామంలో బుధవారం సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలకు అర్హులను ఎంపిక చేయడంలో క్షేత్రస్థాయిలో అధికారులు కృషి చేయాలన్నారు. అర్హులైన వారికి పథకాలు అందేలా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర్రావు, ఎస్సై కొమురయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, గ్రామస్తులు పాల్గొన్నారు. సిర్పూర్(టి) గ్రామ పంచాయతీ పరిధిలోని పేట హెలా కాలనీ, గోవిందాపూర్ కాలనీలోని రేషన్ దుకాణాల్లో బుధవారం ఎ మ్మెల్సీ దండె విఠల్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా సన్నబియ్యం పంపిణీని ప్రారంభించారు. లబ్ధిదారులు సన్నబియ్యాన్ని సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి తిరుపతి పాల్గొన్నారు.

# అధికారులంతా క్షేత్రస్థాయిలో పని చేయాలి



- ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండాలి
- పనుల విషయంలో జాప్యం చేస్తే సహించేది లేదు
- తాగు నీటి సమస్యలను పరిష్కరించాలి
- ఉట్నూర్, ఇంద్రవెల్లి మండలాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్

**ఉట్నూర్, ఎప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**

గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. బుధవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని కేబీ కాంప్లెక్స్ పీఎంఆర్సి భవనంలో ఇంద్రవెల్లి,ఉట్నూర్ మండల తహసీల్దార్,ఎంపిడిఓ, పంచాయతీ రాజ్ శాఖ,విద్యుత్ శాఖ,మిషన్ భగీరథ, పంచాయతీ కార్యదర్శులు,అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాలలో త్రాగునీటి, విద్యుత్, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ, నూతన రేషన్ కార్డులు,రోడ్లు పనులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. గ్రామాలలో నెలకొన్న తాగునీటి సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారానికి ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరించాలన్నారు. అర్హుడైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ చేయాలని,దళారుల హస్తం పకడ్బందిగా చర్యలు చేపట్టాలని అన్నారు.పలు చోట్ల ఇంటిపై విద్యుత్ తీగలు ఉన్నాయని,వాటిని తొలిగించి మరో చోటికి మార్చాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలను సుందరంగా తీర్చదిద్దడానికి అభివృద్ధి పనులను చేపడుతోందని,పనుల విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని,జాప్యం వహిస్తే సహించేది లేదనీ హెచ్చరించారు.ఫ్లోరైడ్ ఉన్న గ్రామాల్లో మంచి నీటిని అందించాలని సూచించారు.అన్ని గ్రామాల్లోని నీటిని సేకరించి తన వద్ద ఇవ్వాలని ఆ నీటిని పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు.ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మెలుగుతూ.విద్యుత్ ను పొదుపుగా వాడాలని అన్నారు. వేసవి కాలంలో గ్రామాల్లో నీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి సన్న బియ్యం పంపిణీ చేస్తోందని,ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇంద్రవెల్లి,ఉట్నూర్ మండలాల తహసిల్దార్, పంచాయతీ రాజ్ డిఈ, ఏఈ, మిషన్ భగీరథ డిఈ, ఏఈ,విద్యుత్ శాఖ డిఈ,ఏఈ, జేఈ,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# ఢిల్లీకి చేరిన సీసీఐ సాధన ఉద్యమం

## కేంద్ర మంత్రి కుమారస్వామికి సమితి నేతల వినతి



**ఆదిలాబాద్, ఎప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్‌లోని సిమెంట్ పరిశ్రమ (సీసీఐ) పునరుద్దరణ కోసం సీసీఐ సాధన కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న మలిదశ ఉద్య మం ఆదిలాబాద్ నుంచి ఢిల్లీకి పాకింది. సీసీఐ పునరుద్ధరణకు ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట గత 20 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేపట్టిన సాధన సమితి సభ్యులు, బుధవారం ఢిల్లీలో నిరసన తెలిపారు. జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం మాజీ మంత్రి జోగు రామన్న, రాజ్య సభ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ సురేశ్‌రెడ్డి, డిప్యూ టీ ఫ్లోర్ లీడర్ రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవి చంద్ర, దామోదర రావు, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో సీసీఐ సాధన సమితి సభ్యులు కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్‌డి కుమారస్వామిని కలిసి వినతిపత్రం అందించి సీసీఐ పరిశ్రమ గురించి క్లుప్తంగా వివరించారు. ఆదిలాబాద్ సిమెంట్ పరిశ్రమ పునరుద్ధరణ జిల్లా ప్రజల చిరకాల వాంఛ అని, ప్రతి ఎన్నికలు బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యేలను గెలిపిస్తే సీసీఐని ప్రారంస్తామని బీజేపీ నేతలు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీసీఐ సాధన కమిటీ కన్వీనర్ దర్శనాల మల్లేష్, కో-కన్వీనర్ విజ్జగిరి నారాయణ, అరుణ్ కుమార్, గుడిపెల్లి నగే ష్, లోకారి పోశెట్టి, కొండ రమేష్, జగన్, సిర్ర దేవేందర్, వెంకట నారాయణ, బొజ్జ ఆశన్న, తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రి మున్సిపాలిటీకి ఉత్తమ స్త్రీనిధి అవార్డు



**మందమర్రి, ఎప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**

2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను స్త్రీనిధి రుణాలు లక్ష్యాలను సాధించినందుకు అలాగే తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లించినందుకు గాను మందమర్రి మున్సిపాలిటీకి ఉత్తమ స్త్రీనిధి అవార్డుకు ఎంపికయింది. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని సమాఖ్య కార్యాలయంలో జిల్లా డిఆర్డిఏ కిషన్ టిఎంసి రఘురాం, పట్టణ సమాఖ్య ప్రతినిధులు సంధ్య, రాధలకు అవార్డులు అందజేసి వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలోని ఏడు మున్సిపాలిటీలలో మందమర్రి మున్సిపాలిటీ స్త్రీనిధి ఉత్తమ అవార్డుకు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం మెప్మాలో ఆర్పిల పనితీరు బాగుందని కొనియాడారు. అలాగే ఈ ఆర్థిక సంవత్సరంలో మహిళలను అన్నిరంగాల్లో ముందుకు రాణించేలా వారికి రుణాలు అందచేసి స్వయం ఉపాధి కల్పించేలా ప్రోత్సహించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఇందిరా మహిళా శక్తి లక్ష్యాలను సాధించాలని మహిళలను మరింత ఆర్థికంగా అభివృద్ధి సాధించడంలో అందరూ పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్త్రీనిధి రీజినల్ మేనేజర్ వెంకట రమణ, సంస్థాగత నిపుణురాలు స్వర్ణలత, ఏటీఎంలు జిల్లా సమాఖ్య పదాధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

# సాగునీరు అందించాలని వినతి

**కడెం, ఎప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**

కడెం, సదర్మట్ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలని బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ అభిలాష అభినవకు రైతులు వినతిపత్రం అందజేశారు. మండలంలోని మొ ర్రిగూడం, చిన్నబెల్లాల, పెద్దబెల్లాల, పెద్దూర్ తండా, చిట్యాల, కొత్త మద్దిపడగ, లక్ష్మీసాగర్ గ్రామాల్లోని పంటలకు మరో రెండు తడులకు సాగునీరు అందించాలని కోరారు. వరి పంట పొట్ట దశలో ఉండగా సాగునీరు అందక పొలా లు ఎండిపోతున్నాయని తెలిపారు. చెరువులు, కుంటలు నింపి సాగునీరు ఇవ్వాలని కోరారు. కలెక్టర్ను కలిసినవారిలో రైతులు వెంకటేశ్, మల్లేశ్, రాజేశ్వర్, శ్రీనివాస్, సత్తన్న, గంగన్న, హనుమాండ్లు, చిన్న రాజం, నర్సయ్య, లింగన్న, లచ్చన్న, రవి, తిరుపతి, శ్రీనివాస్ గౌడ్, రాజేశ్, ఉపేందర్ తదితరులున్నారు.



# విడీసీలకు అధికారిక గుర్తింపు లేదు

**- వసుళ్ళకు పాల్పడితే కేసులు నమోదు**

**- ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి**



**ఆదిలాబాద్, ఎప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**

వీడిసిలు గ్రామ అభివృద్ధి పేరుతో ఎలాంటి వసూళ్లకు పాల్పడరాదని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశించారని ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. బుధవారం డిఎస్పి కార్యాలయం నుండి ఒక పత్రిక ప్రకటన విడుదల చేస్తూ, విడిసిలకు ఎలాంటి అధికారిక గుర్తింపు లేదని తెలిపారు. విడీసీలు గ్రామ అభివృద్ధి పేరుతో ఎలాంటి వసూళ్లకు పాల్పడిన యెడల వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు. బేల మండలం సాంగిడి గ్రామం నందు జైనథ్ మండలం సాంగ్వి గ్రామాల నందు ఇసుక ట్రాక్టర్ల వద్ద డబ్బులు వసూలు చేసిన వీడీసీ లపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. విడిసి లు చట్ట వ్యతిరేకంగా ఇసుక ట్రాక్టర్ల వద్ద వసూలు, కల్లు దుకాణాల ఏర్పాటుకు నిర్వహణకు అనుమతులు, బెల్టు షాపుల నిర్వహణకు అనుమతులు ఇవ్వడం లాంటివి చేయకూడదని ఆదిలాబాద్ డిఎస్పీ తెలిపారు. కల్లు దుకాణాల అనుమతులు ఎక్సైజ్ శాఖ వారు ఇచ్చిన తర్వాతనే నిర్వహించుకోవాలని తెలిపారు. విడిసి వారు అనుమతులు ఇచ్చినా చట్ట వ్యతిరేకం అని తెలిపారు.

# జిల్లాలో మరో ఉపాధ్యాయుడిపై ఫోక్సో కేసు నమోదు, రిమాండ్

## సస్పెండ్ చేసిన నిర్మల్ జిల్లా విద్యాశాఖాధికారి

**నిర్మల్, ఎప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని నర్సాపూర్(జి) ఉన్నత పాఠశాలలో పనిచేసే ఇద్దరు ఉపాధ్యాయులపై ఫోక్సో కేసు నమోదై రిమాండ్‌లో ఉన్న విషయం మరువక ముందే మరో ఉపాధ్యాయుడిపై ఫోక్సో కేసు నమోదు చేసి బుధవారం పోలీసులు రిమాండ్‌కు తరలించిన సంఘటన జిల్లాలో సంచలనం రేపింది. వివరాల్లోకి వెళితే... పెంబి మండలంలోని అంకెన ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న భుక్య సుభాష్ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడిని ఒక క్రిమినల్ కేసులో నిందితుడిగా పేర్కొంటూ , నిర్మల్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 236/2025 ప్రకారం ఫోక్సో కేసును నమోదు చేసి నిర్మల్ సబ్ జైలుకు తరలించారు. ఈ విషయాన్ని డీఎస్పీ, జిల్లా విద్యాశాఖ అధికారికి తెలిపారు. ఈ మేరకు డీఈవో రామారావు సస్పెండ్ చేశారు.